


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 09, ఫిబ్రవరి 2026 16 పేజీలు





# కేసీఆర్ అవినీతిలో.. కిషన్‌రెడ్డికి వాటా

2 లో..

**కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్, హరీష్‌రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నాడు.**

**కేసీఆర్ ను అరెస్ట్ చేసేంత వరకు కిషన్ రెడ్డిని కల్వకుంట్ల కిషన్ రావుగా పిలవాలి**

**కొత్త జిల్లాలను ఏర్పాటు చేయం, పాత జిల్లాలను రద్దు చేయం**

**మెడికల్ బోర్డ్ విషయంలో విషం చిమ్ముతున్న వారికి దెబ్బలు పడుతాయ్...**

**భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ చేసిన అవినీతిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వాటా ఉందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో జయశంకర్ భూపాలపల్లి ఆదివారం జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లాలోని రేగొండ కోడవటంచ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులు, అలాగే రూ.74.15 కోట్లతో అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ రూ. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ అవినీతితో కూలిపోయి కూలేశ్వరంగా మారిందన్నారు. కాళేశ్వరం ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్ హరీష్ రావు అరెస్టు కాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారన్నారు. సోనియా రాహుల్ గాంధీ లను సిబిఐ ఈడీలు కేసుల రూపంలో వేధిస్తున్నాయన్నారు ఫార్ములా వన్ కేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిన ఈడి ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు.

కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లను అరెస్టు కాకుండా అడ్డుకుంటున్న కిషన్ రెడ్డిని కల్వకుంట్ల కిషన్ రావుగా పిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కిషన్ రెడ్డి కెసిఆర్ కు దత్తపుత్రుడుగా మారారని వ్యాఖ్యానించారు. బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తన ఆవేదన వెల్లబుచ్చుకున్న బిజెపి కెసిఆర్ ను అరెస్టు చేయడంలో మీన వేషాలు లెక్కిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు మెడికల్ బోర్డు ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని విష ప్రచారం చేస్తున్న వారి కి దెబ్బలు పడతాయని హెచ్చరించారు. భూపాలపల్లి డివిజన్లో డిస్మిస్ అయిన 217 మంది కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేయడం వల్లనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులకువారికి నష్టం కల్గించే పనిచేయదన్నారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ

## ఓటుకు నోటు కేసు సాక్ష్యాధారాలను చెరిపేందుకే
# ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం కుట్ర

**ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ముమ్మాటికీ కుట్రనే**

**ఓటుకు నోటు సాక్ష్యాధారాలను శాశ్వతంగా తొలగించేందుకే ఈ ప్రమాదం అనే నాటకం**

**ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం పైన అనేక అనుమానాలు ఉన్నాయి**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
ఓటుకు నోటు కేసులో సాక్షాదాలను చెరిపేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎఫ్ ఎస్ ఎల్ ప్రమాద కుట్ర చేశాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం సాయంత్రం హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నేరగాడే ముఖ్యమంత్రి అయినందువల్ల ఇలాంటి దుర్మార్గమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఢిల్లీలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ ఈ కేసుతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులు ఏమైనా దీని వెనుక ఉన్నారా అనే విషయం నిగ్గుతేల్చాలి. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి పాత్ర పైన నిష్పాక్షి క విచారణ జరగాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలి. రేవంత్ రెడ్డితో పాటు వేలాది మంది ఘోరమైన నేరస్థుల కేసుల తాలూకు సాక్ష్యాలు దగ్ధమయ్యాయి, వారంతా




2 లో..



2 లో..

# ములుగు అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**మంత్రి సీతక్క**

**అధిక మెజారిటీతో వసంత రవి యాదవ్, ఆసియా షాహీన్‌ను గెలిపించాలి**

**అధికార పార్టీతోనే మున్సిపాలిటీకి పురోగతి**

ములుగు, ప్రభాతవార్త
ములుగు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యాసం వసంత రవి యాదవ్, 14వ వార్డు అభ్యర్థి ఆసియా షాహీన్ మీర్జాలకు మద్దతుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే

# కేసీఆర్ అవినీతిలో కిషన్‌రెడ్డికి వాటా

### మొదటి పేజీ తరువాయి..

ఇళ్లు నిర్మించమన్నారు. డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశాడన్నారు. కేసీఆర్ కు ఎర్రవల్లి లో వెయ్యి ఎకరాల్లో ఎర్ర వల్లిలో , కేటిఆర్ కు జన్వాడలో 100 ఎకరాల్లో ఫామ్ హౌస్ , హరీష్ రావు, కవిత, సంతోష్ రావులు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు కానీ పేదలకు ఇండ్లు మాత్రం కట్టించలేదన్నారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ఏడాది కి 2 లక్షల ఇళ్లు కట్టిన పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే అవకాశం కేసీఆర్ కు ఉండేదన్నారు. ఏనాడు పేదల ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదని, పేదలపైన ఆయనకు ప్రేమ లేదన్నారు. ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని, రాష్ట్రంలో 22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. వచ్చే బడ్జెట్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పేదల ఆత్మగౌరవం పెరిగేలా , ఆడబిడ్డలు ఆశ్వీరధించేలా ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత మంజూరు చేస్తాం.. 2025 మేలో జరిగిన సరస్వతి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించమన్నారు. 2027 సంవత్సరంలో రానున్న గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం 2,3 వేల కోట్లను ఖర్చు చేసేందుకు కూడా వెనకాడదన్నారు. అదిలాబాద్ బాసర సరస్వతి అమ్మవారి టెంపుల్ నుంచి భద్రాచలం రాములోరి ఆలయం వరకు గోదావరి ఒడ్డున ఉన్న ప్రతి ఒక్క ఆలయంలో సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. రూ. 250 కోట్లతో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తమ ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించిందన్నారు రాబోయే రోజుల్లో దక్షి ణ కుంభమేళాగా మేడారం నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఈ రెండేళ్ల పాలనలో రూ. 17వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీలకే రూ. 6,600 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ బిజెపి బిల్లా రంగాలుగా మారి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేస్తున్నాయన్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ మునిసిపాలిటీల అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. దెబ్బకు దెబ్బ కొట్టి అన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం మహిళా సంఘాలకు 205 కోట్ల రూపాయలు బ్యాంకు లికేంజి అంద రుణాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు డా కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంగం చైర్మన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసు సాక్ష్యాధారాలను చెరిపేందుకే ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం కుట్ర

### మొదటి పేజీ తరువాయి..



ఈరోజు సమాజంలో ఫ్రీగా తిరిగే అవకాశం లభిస్తుంది. రేవంత్ రెడ్డికి, బడే భాయ్ (బీజేపీ)కి సంబంధం లేకుంటే ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి. తెలంగాణ ప్రజలు ఈ మొత్తం వ్యవహారాన్ని ఒక కుట్రగా భావిస్తున్నారు. ఎఫ్ఎస్ఎల్ ప్రమాదంపైన కెటిఆర్ సంచలన ఆరోపణలు చేశారు. నిన్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నాంపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదానికి కారణం ఓటుకు నోటు కేసులో నిందితుడిగా ఉన్న ముఖ్యమంత్రే కుట్ర చేసి సాక్ష్యాధారాలను దగ్ధం చేశారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసు దాదాపు ముగింపు దశకు వచ్చి శిక్ష పడుతుందన్న కారణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి హోం శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ ప్రమాదం వెనుక ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రజలు కూడా వ్యక్తం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి లాంటి ఒక క్రిమినల్, దొంగ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం వలన అనేక దుర్మార్గాలను తెలంగాణ గత రెండు సంవత్సరాలుగా చవిచూస్తున్నదని, అలాంటి వరుస సంఘటనల్లో భాగంగానే తాజాగా ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. అయితే ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి ఆ కేసులోని ఆధారాలన్నింటినీ భద్రపరిచిన ఫోరెన్సిక్ లాబొరేటరీని కుట్రపూరితంగా ఆధారాలన్నీ ధ్వంసం చేసేటట్టు అగ్ని ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారు అన్నారు. కేవలం మూడు అంతస్తుల భవనంలో జరిగిన ప్రమాదాన్ని, మొదటి అంతస్తులో ఉన్న అగ్నికీలలను ఆర్పడానికి మూడున్నర గంటల సమయం పట్టిందీ అంటే ఇంతకు మించి కుట్ర అనడానికి వేరే విషయం అవసరం లేదు అన్నారు. ఈ ప్రమాదం జరిగిన తీరు పైన కేటీఆర్ అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఫోరెన్సిక్ ల్యాబ్‌లో చలికాలం అగ్ని ప్రమాదం జరగడం, 24 గంటలు ఉద్యోగులు ఉండాల్సిన చోట ఉద్యోగులు ఎవరూ లేరని చెప్పడం, నిన్న ప్రమాదం పెద్దగా జరగలేదని చెప్పిన ప్రభుత్వం ఈరోజు మొత్తం 2015 నుంచి 10 సంవత్సరాల పాటు అనేక కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలు పూర్తిగా దగ్ధమయ్యాయని ప్రకటించడం చూస్తుంటే ఇది కచ్చితంగా రేవంత్ రెడ్డి చేయించిన పనే అని కేటీఆర్ అన్నారు. 11 సంవత్సరాలుగా ఓటుకు నోటు కేసు కొనసాగుతున్నదని, అది ప్రస్తుతం చివరి దశలో ఉన్నదని, అందులో నుంచి బయటపడడానికే ఈ అగ్ని ప్రమాదం నాటకం, కుట్ర అని కేటీఆర్ తెలిపారు. ఢిల్లీలో బీజేపీతో అంటకాగుతున్న కొంతమంది వ్యక్తుల సూచన మేరకు, ఢిల్లీ పెద్దలు ఇచ్చిన ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ ల్యాబ్‌ని రేవంత్ రెడ్డి తగలబెట్టించాడన్న అనుమానాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. అందుకే పూర్తిగా బిల్డింగ్‌లో ఉన్న సాక్ష్యాధారాలతో పాటు రికార్డులను, కంప్యూటర్లను, చివరికి సర్వర్లను నిర్విఘ్నంగా మూడున్నర గంటల పాటు దగ్ధం చేశారని కేటీఆర్ అన్నారు. మెత్తం 50 కంప్యూటర్లను, సర్వర్లను దగ్ధం చేశారన్నారు. ఈ ఘటనలో వేలాది ఘోరమైన నేరాలకు సంబంధించి, నేరస్తులకు సంబంధించిన సాక్ష్యాధారాలు కూడా దగ్ధమయ్యాయని, దీనితో వారు సమాజంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఏర్పడిందన్న ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ప్రమాదంలో పెద్దగా నష్టం జరగలేదని చెప్పిన ప్రభుత్వం, ఈరోజు ఎఫ్ఐఆర్ లో మాత్రం పూర్తిగా సాక్ష్యాధారాలు ఉన్న కార్యాలయం దగ్ధమైందని.. సాక్ష్యాధారాలు ఉన్న రూం దగ్ధమైందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో చీకటి దొంగ ఒక్కటైనట్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నేరగాడు అయినందున ఈ విషయం ఒక కుట్రపూరిత యాక్సిడెంట్‌గా భావిస్తున్నామన్నారు. ఇప్పటికే కేంద్రంతో లాలూచీ పడి తన అవినీతిని, అక్రమాలను కప్పి పెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి, ఈ ఓటుకు నోటు కేసు విషయంలో కూడా కేంద్రంతో లోపాయికారీ ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఢిల్లీకి వెళ్ళినప్పుడల్లా కేంద్ర మంత్రి అమిత్ షా కాళ్ళు పట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ విషయం న్యాయస్థానంలో ఉంది కాబట్టి, శిక్ష పడే అవకాశం ఉన్నది కాబట్టే తన చావు తెలివితేటలతో సాక్ష్యాధారాలు మాయం చేసే ఒక డెడ్లీ కుట్రకు తెరలేపిండని, ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే కల్పించుకొని నిజానిజాలు బయటకి తీయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకవేళ రేవంత్ రెడ్డి అనే ఛోటా భాయ్‌ని బడే భాయ్ కాపాడడం లేదు అనే విషయం ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉన్నదని, బీజేపీరేవంత్ రెడ్డి మధ్య లాలూచీ లేకుంటే వెంటనే కేంద్రం తన ఉన్నత విచారణ సంస్థలతో ఈ అంశంలో స్పష్టమైన విచారణ చేయాలన్నారు. దీనితో పాటు ఒక రిటైర్డ్ జడ్జిని అపాయింట్ చేసి ఈ అంశాన్ని నిగ్గు తేల్చాలని ప్రభుత్వానికి సవాలు విసిరారు. మరోవైపు రాష్ట్ర పోలీసు యంత్రాంగం పైన తమకు నమ్మకం లేదని, అనేక మంది పోలీసులు ముఖ్యమంత్రి ప్రైవేట్ ఆర్మీగా వ్యవహరిస్తున్నారని, నిజంగానే రాష్ట్ర ప్రభుత్వ పోలీసు యంత్రాంగానికి, డీజీపీకి దమ్ముంటే నిజానిజాలను బయటపెట్టాలని సవాలు విసిరారు. రాష్ట్రంలో ఉన్న పోలీస్ వ్యవస్థను తన ప్రైవేట్ సైన్యం, ఆర్మీ లాగా ముఖ్యమంత్రి వాడుకుంటూ భూముల సెటిల్మెంట్ల నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి కుటుంబ బావమరుదుల ప్రైవేట్ ఆర్మీ లాగా పోలీసులు వ్యవహరిస్తూ వారి ద్వారా చేస్తున్న అరాచకాలు తెలంగాణ అందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికే బీజేపీరేవంత్ రెడ్డి బడే భాయ్‌ఛోటా భాయ్ అనుబంధం బలంగా ఉన్నదని, అందుకే స్వయంగా ప్రధానమంత్రి ఆరోపణలు చేసినా, ఇప్పటిదాకా సుప్రీంకోర్టు చెప్పినా హెచ్‌యూ భూముల్లో ఇప్పటిదాకా ఎలాంటి ఎంక్వైరీ జరగలేదన్నారు. మొన్నటికి మొన్న సింగరేణి కుంభకోణం బయటపెట్టినా కేంద్రం కనీసం పట్టించుకోలేదన్నారు. అందుకే రేవంత్ రెడ్డి వెనకాల, ముఖ్యంగా ఈ అగ్ని ప్రమాదం వెనకాల ఢిల్లీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న కొంతమంది హస్తం ఉన్నదని, వారికి ఓటుకు నోటు కేసులో సంబంధం ఉన్నదని, వారి ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఈ ప్రమాదమనే కుట్రకు తెరలేపిండా అనే విషయం స్పష్టం చేయాలన్నారు. అందుకే రిటైర్డ్ జడ్జితో విచారణ చేయిస్తే మొత్తం విషయాలు బయటకు వస్తాయని కేటీఆర్ అన్నారు.



# ములుగు అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

### మొదటి పేజీ తరువాయి..

సాధ్యమని స్పష్టం చేశారు. ములుగు ముందుకు రావాలంటే 20 వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించే బాధ్యత ప్రజలదేనని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సహకారంతో త్వరలోనే రూ. 60 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. పట్టణంలోని ప్రతి గల్లీకి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, అన్ని వార్డుల్లో సైడ్ కాల్వలు, సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం, తోపుకుంట సుందరీకరణ పనులు, శ్మశాన వాటిక ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. రూ. 25 లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తామని, ముస్లిం సోదరుల కోసం కబరస్తాన్ ప్రహరీ గోడతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో 250 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, త్వరలో రెండో విడత ప్రారంభిస్తామని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి 650 కొత్త కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో ములుగు అభివృద్ధి నిరక్ష్యాన్లికి గురైందని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ పదవి కాంగ్రెస్ చేతికి వస్తే పట్టణానికి కావాల్సిన సదుపాయాలు వేగంగా అందిస్తామని, అందుకే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడకుల అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బొచ్చు సమ్మయ్య సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, 1వ వార్డు అభ్యర్థి బెజ్జం పాపరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అభ్యర్తించారు. ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా బాజా భజింత్రీలతో మొదటి వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన, సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వార్డులోని డ్రైనేజీ, రహదారులు, తాగునీటి, స్తంభాలు, వీధి దీపాలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, నిమ్మాని శేఖర్ రావు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

### చెరుకుపల్లి నరేందర్.

**బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 8.**

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు కౌన్సలర్ కొండపల్లి సరిత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాశబోయిన గణేష్, రావుల సందీప్, రాయల సాయి కుమార్, నిమ్మల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిదాలు తలెత్తకుండా ఎన్నికల ఏర్పాట్లను పూర్తిచేయాలి

## -కలెక్టర్ సత్యశారద

**నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ను సందర్శించి



ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించి, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, సామగ్రి పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీపీసీడీఓ పుష్పలత, కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని మృతి పార్టీకి తీరనిలోటు



**కొడకండ్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలంలోని గుమ్మల బండతండా గ్రామానికి చెందిన గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ యాకేష్ (17) ఆదివారం ఉదయం ఫిట్స్‌తో అకాలమరణం చెందారు. ఈవిషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గయూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేషు యాకేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ యాకేష్‌నాయక్ మృతి యూత్‌కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, పార్టీ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనేవాడన్నారు. గుమ్మలబండ తండాలో అందిరికీ కలివిడిగా ఉండే యాకేష్ అకాలమరణంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర సునీల్‌రెడ్డి, కొడకండ్ల గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు మసురం రవీందర్, గిర్నితండా సర్పంచ్ సుధీర్, ఏఎంసీ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, బత్తుల వెంకన్న, నాయకులు వెంకన్న, ఐతరాజు, వీర్యనాయక్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్ యాదవ్, గుగులోత్ యాకేష్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు సర్పంచ్ కి ఘన సన్మానం

**నడికుడ, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త):**

మండలంలోని ధర్మారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాసిపాక ఎల్లస్వామికి నడికుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల2006 2007 కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లస్వామి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహచర మిత్రుడు కాకి శ్రీకాంత్ (బాహుబలి యాక్టర్ )మాట్లాడుతూ. ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నిక కావడం గర్వ కారణం అని అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని స్నేహితులు ఆకాంక్షించారు. రాబోయే తరాలకు మీ సేవ ఉపయోగపడుతుందన్నారు.



గ్రామ పాలన బాధ్యతలను గ్రామస్తుల ఆశలకు అనుగుణంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ ఎల్ల స్వామి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కింద విడిపోయి వివిధ హోదాలతో ఉన్నవారు మళ్లీ అందరూ ఒకచోట కలుసుకోవడం అభినందనీయమన్నారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పని చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో తమ పదవ తరగతి మిత్రులందరికీ ఎలాంటి సహాయ సహకారాలు అందజేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సహచార మిత్రులందరు ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు.

# బీజేపీతోనే పరకాల స్మార్ట్ సిటీ: మల్కాజిగిరి ఎంపీ ఈటల

**పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )**

పరకాల స్మార్ట్ సిటీగా మార్చేది ఒక బీజేపి పార్టీతోనే సాధ్యమైతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం పగడాల కాశీ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించారు. హన్మకొండ జిల్లా ఇంచార్జ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల ఇంచార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. రాజేందర్ పరకాల పట్టణంలో పర్యటించారు. ఆయన రాకతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనగా పట్టణ మంతా కాషాయ జెండాలతో కిటకిటలాడింది. ఎల్‌బీసీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి మీదుగా బస్టాండ్ కూడలి వరకు ఈటల రాజేందర్ భారీ ర్యాలీగా తరలివచ్చారు. బీజేపీ



నాయకులు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సభలో ఈటల మాట్లాడుతూ"పరకాలను నిజంగా స్మార్ట్ సిటీగా మార్చాలంటే అది ఒక్క బీజేపీతోనే సాధ్యం" అని స్పష్టం చేశారు. పరకాల ప్రజలు 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ గతాన్ని, కాంగ్రెస్ వర్తమాన వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రూ.2500 ఆర్థిక సహాయం ఇప్పటికీ అందలేదని, మహిళలకు సుమారు రూ.65 వేల బకాయి ఉందని విమర్శించారు. భర్త మృతి చెందిన మహిళలకు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం లేదని, రైతు భరోసా కూడా సక్రమంగా రైతులకు చేరడం లేదని ఆరోపించారు. "కాంగ్రెస్ ఎటు నడిచేది కాదని ప్రజలు ఇప్పటికే నిర్ణయించు కున్నారు. నిరుద్యోగ భృతి విషయంలోనూ కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ యువతను మోసం చేశారని, రూ.4000 నిరుద్యోగ భృతి ఇప్పటివ రకు ఎవ్వరూ ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి దేశ ప్రజలే ఆయన కుటుంబమని పేర్కొన్నారు. గతంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. 16వ ఫైనాన్స్ కమిషన్ నిధులతోనే గ్రామాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి సాధ్యమవు తాయని, మార్పు కావాలంటే బీజేపీతోనే సాధ్యమని ఈటల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గురు ప్రసాద్, ఆర్సి జయంతి లాల్, దేవనూరి మేఘనాథ్, సంద్ర మధు, పురుషోత్తం, ఎర్ర రామన్న, ఎరుకల దివాకర్, కాసగాని రాజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**నెల్లికుదురు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ షాకు గురై యువ రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానికులు తెలియజేసిన వివరాలు ఎలా ఉన్నాయి... మండలంలోని ఎర్రబెల్లి గూడెం శివారు జీపి బడి తండాకు చెందిన బిలావత్ పాప(48), తన సొంత పొలంలో మోటారు వేయడానికి వెళ్లిన క్రమంలో అంతకుముందే విద్యుత్ స్తంభం నుండి తెగిపడిన సర్వీస్ వైరు తెగిపడి విద్యుత్ స్తంభం వద్ద పడి ఉన్న విషయాన్ని గమనించని ఆ రైతు, మోటర్ వే యడానికి వెళుతుండగా విద్యుత్ షాకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు

## నేడు పరకాల లో కేటీఆర్ పర్యటన

**పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు పరకాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించనున్నారు. పరకాల మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు పరకాలకు చేరుకోనున్న కేటీఆర్ బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ, అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేశారు. పరకాల పట్టణంలో ర్యాలీ, కార్నర్ మీటింగ్ జరిగే ప్రాంతాలను గులాబీ జెండాలతో ముస్తాబు చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పదివేను వేల మందితో నిర్వహించనున్న బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారని ధర్మారెడ్డి తెలిపారు

## ప్రమాదానికి అడ్డుకట్ట వేసే వారే లేరా..?

**శాయంపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)**



పరకాల, హనుమకొండ జాతీయ రహదారిపై మాందారిపేటకొత్తగట్టు శివారులోని క్రషర్ల నిర్వాహకులు టిప్పర్లలో డోర్ లేకుండా పెద్దపెద్ద బండరాళ్లను క్వారీ నుంచి క్రషర్ కు తరలిస్తున్నారు. దీంతో వెనుక వెళ్లే వాహనదారులు రాళ్లు కింద పడతాయని భయపడుతున్నారు. అటు ఆర్టీఏ అధికారులు స్థానిక అధికారులు చూసి చూడనట్లు వవహరిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి డోర్లు లేకుండా తిరుగుతున్న టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ప్రజాపాలన-ప్రగతి బాట సభకు స్వయం సహాయక సంఘాల సభ్యులు

**. శాయంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవా**

భూపాలపల్లి జిల్లాలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన-ప్రగతి బాట భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్ల కోసం ఏర్పాటు చేసిన బస్సులను ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) మేన శ్రీను, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఏపిడీ) బొజ్జ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు దయాకర్, రాజేంద్రప్రసాద్, సరిత, అనిత, ఏపీఎంలు వేణుగోపాలరావు, దివాకర్ రాయ్, సీసీలు విజయ్ కుమార్, శ్రీనివాస్, అనూష, మంజుల, వివోఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లు పాల్గొన్నారు.

## మల్లెపల్లి లక్ష్మయ్య ను కలిసిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆదివారం సీ డి యస్( సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష మ్రయ్య ని వారి స్వగృహంలో పివి రమణ (హైకోర్టు అడ్వకేట్ ) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సిడిఎస్ వ్యవస్థ నిర్మాణం చేసినటువంటి సందర్భంలో వారి యొక్క కృషిని వారి బుద్ధ భవన్ కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సిడిఎస్ అభ్యున్నతికి పివి రమణ ఆధ్వర్యంలో 25 వేల చెక్కును అందించి వారి సేవలను ఇకముందు ప్రజలకు చేరే విధంగా వారి సేవలు ఉండాలని కోరుతూ వారికి చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , రాష్ట్ర కార్యదర్శి బట్టు స్వామి , వరంగల్ రీజినల్ నాయకులు ఆర్కే



స్వామి , కొమురయ్య , నరసింహ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిడిఎస్ వ్యవస్థాపకులు మల్లెపల్లి లక్ష మ్రయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లతోపాటు అన్ని వర్గాల ప్రజలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్నటువంటి సిడిఎస్ యొక్క సేవలను పొందాలని సిడిఎస్ యొక్క అభివృద్ధికి ఉపయోగపడాలని అందరినీ కోరడం జరిగింది.

## ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో వార్షికోత్సవ సంబరాలు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త.**

హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో ఎంతో వైభవంగా పాఠశాల వార్షికోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా లైఫ్ కోచ్, ఫ్యామిలీ కౌన్సిలర్ రమా రావి హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. నేటి సామాజిక పరిస్థితులలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు సమానమని భావంతో పిల్లల పెంపకం జరగాలని కోరారు. సమయపాలన పాటిస్తూ అన్ని నైపుణ్యాలను నేర్చుకుంటూ సమగ్ర విద్యాభ్యాసన జరిగినప్పుడే సమాజానికి అవసరమయ్యే వ్యక్తి రూపొందుతాడని తెలిపారు. ఈ సి జి ఫౌండర్, సైకాలజిస్ట్ గుడల్లి శివ ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై అధికంగా ఉండడం వలన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాడు. విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రులు ఎలా కష్టపడుతున్నారో చూస్తూ చదువుకోవాలని సూచించాడు. పాఠశాలలో విద్యతోపాటు ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యతనివ్వడం ఎంతో అభినందించదగా విషయమని కొనియాడారు. విద్యార్థుల ఉపన్యాసాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, పాటలు, డాన్స్, నాటకాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, అశోక్ రెడ్డి, రాహుల్ వర్మ, శ్వేతా రెడ్డి, శ్వేత, రజిత, రాధిక, చంద్రమోహన్, మహేష్, మురళీకృష్ణ లతోపాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల చేతిలో బందీగా..పోచమ్మ తల్లి మన్యం భూమి.

**.నడికుడ,ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త )**

:పోచమ్మ తల్లి మన్యం భూమి అక్రమనకు గురయ్యాయనీ రెండు సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు భూమి అక్రమార్కుల చేతిలో బందీగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామంలో శివారులోని సర్వేనెంబర్ 475/11/1 పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం దాత పింగిలి మహేందర్ రెడ్డి ఎకరం భూమి అప్పటి గ్రామ పెద్దలకు చూపించారని గ్రామ వృద్ధులు తెలపడం గమనారం. ఒక ఎకరం భూమికి గాను ఇప్పుడు పోచమ్మ తల్లి గుడి ప్రాంగణ విస్తీర్ణత 7 గుంటలు మాత్రమే ఉందని మిగులు ఉన్న 33 గుంటల పోచమ్మ తల్లి భూమి అన్యకాంతం అయిందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్



కొంగోటి తిరుపతి ఫిర్యాదు చేయడంతో పోచమ్మ గుడి ప్రాంగణాన్ని పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. సోమవారం ఎమ్మార్వో దృష్టికి పోచమ్మ తల్లి భూమివిషయంతెలియపరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణ పనులను పర్యవేక్షి ంచి గ్రామ ప్రజలను గ్రామాన్ని చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఫిబ్రవరి 12 జాతీయ సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలి

**ఐ ఎన్ టి యు సి, సిఐటియు పిలుపు**

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కార్మిక హక్కులు నిలబెట్టుకునేందుకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని ఐ ఎన్ టి సి అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలు లు పిలుపునిచ్చాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం జరిగే ఈ సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశాయి. ప్రధానంగా కార్మికులకు ఉరితాడుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఐ ఎన్ టి యు సి, సి ఐ టి యు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మిక వర్గం 1920 నుండి పోరాడి అనేక హక్కులు సాధించుకున్నది, ఈ హక్కులన్నీ సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యుటి చట్టం, వర్క్ మెన్ కాంపెన్సేషన్ ఆక్ట్ చట్టం, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ చట్టం, కనీస వేతన చట్టం, బోనస్ యాక్ట్ చట్టం, కాంట్రాక్టు ఎబాలిష్మెంట్ యాక్టు, పిఎఫ్, ఈఎస్ఐ మొదలగు 44 చట్టాల రూపంలో పొందుపరిచి ఉన్న చట్టాలను ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక హక్కులనే హరిస్తూ పార్లమెంట్లో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అంతేకాక 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నాలుగు కోడ్ లుగా చేసిన చట్టాన్ని అమలు చేయబోతోంది. ఈ చట్టాన్ని తక్షణమే వెనుకకు తీసుకోకపోతే కార్మికులకు, ్రకార్మిక హక్కులకు ఉరివేసినట్టేనని, కాబట్టి తక్షణమే కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఐ ఎన్ టి యు సి ఐ టి యు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్



లు అమల్లోకి వస్తే, లేబర్ డిపార్ట్మెంట్ కు ఎలాంటి అధికారాలు ఉండవు. అసలు ఉనికి ఉండదు. కార్మికుల హక్కుల కోసం ఏర్పాటుచేసిన లేబర్ కోర్టులు అసలు ఉండవు. అన్ని కేసులు ట్రిబినల్స్ కి పోవాల్సిందే, కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోదని, కేవలం ఫెసిలిటేటర్ గా ఉంటారని లేబర్ కోడ్ లోనే పేర్కొన్నది. చట్టాల ప్రకారం కోర్టులు తీర్పులు ఇస్తాయి, కాబట్టి కోర్టులో కూడా కార్మికులకు న్యాయం జరగదు. ఇటువంటి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకు అప్పజెప్పేందుకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ ఈనెల ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరిగే అన్ని జాతీయ సంఘాల పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని ఆర్టీసీ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, సిఐటియు అనుబంధ సన్ఘఘ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు, సిహెచ్ రామచందర్ లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.




## నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ



**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు.. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష మ్రణ్, నేదునూరి రాజమోళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్,గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాషబోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన సెయింట్ మేరీస్ విద్యార్థులు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఢిల్లీ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్షల్లో సత్తా చాటి ఉత్తమ ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నాడు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహనను పెంచి, వారిలో ఉన్న ప్రయోగాత్మక విజ్ఞానాన్ని వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించే ఈ ఒలంపియాడ్ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాలలో విద్యార్థులను ఘనంగా అభినందించాడు. నేటి పోటీ ప్రపంచ యుగంలో ప్రతి విద్యార్థి అనుక్షణం మారుతున్న ప్రపంచకరణాన్ని అర్థం చేసుకొని చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని ఆయన సూచించాడు. పాఠశాల స్థాయిలోనే అన్ని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత చదువుల వైపు ప్రయాణించాలని విద్యార్థులకు సూచించాడు. ఉపాధ్యాయుల సైతం ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందుకునే విధంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించాడు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తూ ప్రశంసించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెలగటి కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు తిరుమలేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ , లలిత , శిరీష ,జాంగిర్, ప్రియాంక లు పాల్గొన్నారు.

# నాడు కొనలేని పరిస్థితి... నేడు అమ్మలేని దుస్థితి...

**ఎలాంటి పర్మిషన్లు లేకుండానే వెలుస్తున్న వెంచర్లు.**

**తలలు పట్టుకుంటున్న కొనుగోలు దారులు**

**మండలంలో ఇళ్ల స్థలాల ధరలు తుస్సు మన్నాయి.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారు చేసేది ఏమీ లేక తలలు పట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మండలంలో ఎలాంటి పర్మిషన్లు లేకుండానే రహదారులు వేసి వెంచర్లు చేయడం కూడా జరిగింది. ప్రధానంగా మండలంలో మండల కేంద్రంతో పాటు పసర గ్రామంలో పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. గత కొద్ది సంవత్సరాల క్రితం ఉధృతంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిన ఈ వ్యాపారం గత రెండు సంవత్సరాలుగా నీరుగారి స్టాక్ మార్కెట్ మాదిరిగా తలకిందులై పడిపోయింది. దీంతో ప్లాట్లు కొన్న వారు అవసరాలకు అమ్ముకోలేక కొనేవారు లేక ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంతో ప్లాట్లు చేసే వారు కూడా ముందుకు రావడం లేదు. ఒకటి అర కోర చేసిన కొనేవాడు లేక,వ్యాపారులు సుముఖంగా లేరు. ప్లాట్లు కొందామన్న ఆలోచన ఉన్నవారు కూడా తటస్థంగా మారారు. ప్రధానంగా పసర లో ప్లాట్లకు పూర్వవైభవం రావాలంటే ఇప్పట్లో సాధ్యం కాదు అన్నట్టుగా మారింది. కారణం ఏంటన్నది అర్థం కాక ప్లాట్లు అమ్మేవారు కొనేవారు ఆలోచనలో పడ్డారు.



ఒకప్పుడు నాటుకుంటే రెండు మూడు సంవత్సరాల్లో డబల్ అవుతుందన్న ఆలోచన కొనుగోలు దారుల్లో ఉండేది అలాంటిది ఇప్పుడు ప్లాట్ల పై ఇన్వెస్ట్ చేయాలంటే జంకుతున్నారు. ఆరోగ్యం కోసం కుటుంబ అవసరాల కోసం అమ్ముదామన్న కొనేవారు దొరకక గతంలో ప్లాట్లు కొన్న వాళ్ల సమయానికి డబ్బు రానప్పుడు ప్లాట్ ఉండి ఏమి లేక ఏమి అంటూ గునుకుంటున్నారు. మళ్లీ ప్లాట్ల ధరకు రెక్కలు వస్తేనే మార్కెట్ కొంచెం రెపరెపలాడుతూ ఉంటుందని కొనేందుకు మధుపరులు ఆసక్తి చూపుతారని ఆరంగంలో అనుభవం ఉన్న పలువురు అభిప్రాయపడుతున్నారు.

## దశదిన కర్మలకు హాజరైన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంగపేట ఫిబ్రవరి8, ప్రభాత వార్త.**



మంగపేట ఎస్.ఐ. టీ వీఆర్ సూరి మరదలు కావ్య పూలమాల వేసి నివాళ్లు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు పాలకుర్తి నియోజకవర్గం తొర్రురు మండలం లోని మడిపల్లి గ్రామం లో మంగపేట యస్ ఐ టివీఆర్ సూరి మరదలు కావ్య ఇటీవల కాలం లో హార్ట్ ఎటాక్ తో స్వర్గస్తులు అవ్వగా ఈరోజు వారి నివాసం వద్ద దశదిన కర్మల కార్యక్రమం జరుగగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు తెలిపి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి , జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, పూజారి సమ్మయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,రంజిత్, భూతం పవన్,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి చేయూత...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకొన్న ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆదేశానుసారం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్ మృతిని కుటుంబానికి పది వేల రూపాయలను చేయుతనందించారు. ఆయన వెంట అందె కుమార్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని విజేందర్, నామని అన్నారావు లు ఉన్నారు.

## ఘనంగా శివయ్యకు మహా రుద్రాభిషేకం

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆయలంలో శివ స్వాములు, భక్తులు ఆదివారం వైభవంగా మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు లాంటి కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి కృపతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తులతో కలిసి శివ స్వాములు రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, నాయకులు ఇప్ప మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**వీణవంక, ప్రభాత వార్త:**



మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం లద్దులతో మహాభిషేకం నిర్వహించారు. అనంతరం శివరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు అల్లంకి సాంబమూర్తి, రమేష్, నాగన్న, విశ్వంభర్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ స్థాయి సిఎం కప్ పోటీలు ప్రారంభం

**హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి సెకండ్ ఎడిషన్ ఆఫ్ చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలు ఆదివారం హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో 500 మంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతడుపుల కస్తూరి, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి చిరుత శ్రీనివాస్, 7 మండలాల ఎస్జీఎఫ్ కార్యదర్శులు శ్రీలత, పోతన శ్రీనివాస్, బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన మాజీ చైర్మన్ తోట రమేష్.

**మంగపేట ఫిబ్రవరి8, ప్రభాతవార్త.**



మంగపేట మండలం నర్సింసాగర్ గ్రామానికి చెందిన మంగపేట మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ సహోదరుడు కాడబోయిన రవీందర్‌మమత దంపతుల కుమార్తెలు అక్షయ,వినీతల పుష్పాలంకరణ వేడుక చెల్పూరు గ్రామం భూపాలపల్లి జిల్లా ఇంజనీరింగ్ గణేష్ మండపం లో జరగగా ఈ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ చైర్మన్ తోట రమేష్. ఈ కార్యక్రమంలో వీరి వెంట మాజీ పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ మాజీ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణరావు మల్లూరు దేవస్థాన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పూజారి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నర్సింసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ మండల యూత్ నాయకులు గొని రమేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం

**వీణవంక, ప్రభాత వార్త:**



బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్ - 4 సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కో ఆర్డినేటర్ బి. బిందు తెలిపారు. పిఎం శ్రీ టిజిఎంఎస్ ఘన్ముకుల వీణవంక పాఠశాలలో వాయిస్ ఫోర్ సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్ ఆధ్వర్యంలో హర్ వాయిస్ దిశా కార్యక్రమంలో భాగంగా ఈనెల 2 నుండి వ 11 తేది వరకు 7,8,9 తరగతుల 104 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్ - 4 సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ ముక్తేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ ముక్తేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చార్యులు అర్చకత్వంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉపసర్పంచ్ సంగే రజిత, ఆలయ కమిటీ చైర్మన్ దావూ తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో పోటాపోటీ....

### నేడే చివరి రోజు మద్యం డబ్బుల పంపిణీ షురూ.....

### చైర్మన్ అభ్యర్థులకు చమటలు పట్టిస్తున్న రెబల్స్,

### ఇండిపెండెంట్‌లు అన్నీ వార్డుల్లో వేడెక్కిన ప్రచారం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు జోరు పెంచారు. గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రచారం చివరి రోజు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసు కునేందుకు తొక్కిన గడపనే మళ్లీ తొక్కుతూ ఓటర్లను బ్రతిమాలటం కాళ్ల వేలా పడటం కనిపిస్తుంది. పట్టణంలోని 28 వార్డులలో ఎక్కడ చూసినా మైకుల హోరు ప్రచారాల జోరు పెరిగింది. మున్సిపాలిటీ బీసీ జనరల్ కావడం తో చైర్మన్ పదవికి అధికారం కాంగ్రెస్ పార్టీ లో పోటీ పెరిగింది. గత మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు లు ఈసారి మున్సిపల్ పీఠం చేపట్టేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నారు. అందులో భాగంగా చైర్మన్ అభ్యర్థులుగా ఉన్న వీరు తమకు అను కూలమైన నాయకులకు కార్య కర్తలకు వివిధ వార్డులలో పోటీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి ఎన్నికలకు సిద్ధమయ్యారు. పూర్తిస్థాయిలో పార్టీ బి ఫామ్ ఇప్పించేందుకు కృషి చేసి కొత్త మేరకు సఫలీకృతమైన మిగతా చోట్ల వారికి సంబంధించిన అభ్యర్థులు కొంతమంది ఇండిపెండెంట్ లు గా బరిలో నిల్చున్న పరిస్థితి కనపడుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల మున్సిపాలిటీలో హస్తం పార్టీకి తిరుగుండదని భావించిన ప్రస్తుతం ఆ పరిస్థితి అనుకూలంగా లేకుండా పోయింది. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ నుంచి బలమైన ఎక్కువ వార్డులలో అభ్యర్థులు బరిలో ఉండటం, అలాగే పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు రెబల్స్ బెడద కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. మొత్తం 28 వార్డుల లో కాంగ్రెస్ పార్టీ హై 25 వార్డులో పోటీ చేస్తుండగా సిపిఐ రెండు స్థానాలు సిపిఎం ఒక స్థానంలో పోటీ చేయడం జరుగుతుంది. ఈ వార్డుల లో సైతం కొంతమంది కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడి రెబల్ అభ్యర్థులుగా నిలిచారు. ముఖ్యంగా పార్టీ చైర్మన్ అభ్యర్థులుగా పేర్కొంటున్న దొత గాని శ్రీనివాస్ గౌడ్ పోటీ చేస్తున్న 20 వ వార్డు లో, తన్నీరు మల్లికార్జున్ పోటీ చేస్తున్న 21వార్డుల్లో రెబల్స్, ఇండిపెండెంట్ల పోటీ బెడద ఉన్నట్లు సమాచారం. మరో అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల మల్లయ్య సైతం 18 వ వార్డులో పోటీ చేస్తూ గెలిస్తే చైర్మన్ అభ్యర్థి అవుతారనే వార్తలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులు డబ్బు మద్యం, చికె న్ ఇతర నిత్యావసర వస్తువు లను పంపిణీ చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తుంది. గత మున్సిపల్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి కాంగ్రెస్ పార్టీ కి రెవల్స్ బెడద ఎక్కువైంది. ముఖ్యంగా ఆ పార్టీ నుంచి పోటీ చేస్తున్న పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు అనేక చోట్ల రెబల్స్ బెడద విపరీతంగా ఉంది. అనాదిగా పార్టీని నమ్ము కున్నటువంటి వారికి టికెట్లు ఇవ్వలేదని, ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారని పాత కాంగ్రెస్ నేతలు పార్టీ నాయకత్వంపై గుర్రుమంటు న్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు పెద్ద ఎత్తున మద్యం, డబ్బు పంపిణీ చేస్తూ గెలుపు పై ఎంతో ఆశ తో ఉన్నారు. అయితే మున్సిపల్ చైర్మన్ గా రిజర్వే షన్ ప్రకారం బీసీ నుంచి పురుషులకు అవకాశం ఇస్తే వైస్ చైర్మన్ పదవి జనరల్ మహిళ కు ఇచ్చే అవకాశం ఉందని కొంత మంది తమ కుటుంబ మహిళలను ఎన్నికల్లో నిల బెట్టినట్లు ఊహాగానాలు విని పిస్తున్నాయి. ఏది ఏమైనా ఎన్నికల అనంతరం పట్టణంలో అన్ని వార్డులలో చాప కింద నీరులా ఉన్న పార్టీ గ్రూపు రాజకీయాలు పెరిగి ఘర్షణలు పెరిగిపోతాయని ఆలోచన, వార్త లు గుప్పు మంటు న్నాయి. ఇక పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఓటర్ నాడీ ఎలా ఉందో వారికెవరికీ అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు ఈనెల 11న జరిగే మున్సిపాలి టీ ఎన్నికల్లో ఓటరు ఎవరికి ఓటు వేస్తారనేది ప్రతి ఒక్కరికి ప్రశ్నార్థకం గా మారింది. ఈ క్రమంలో 13న ఎన్నికల ఫలి తాలు కొందరికి సంతోషాన్ని మరి కొందరికి వేదనను కలిగించక తప్పదనే విషయం హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో అందరికీ తెలిసిందే.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 11న స్థానిక సెలవుగా ప్రకటించిన జిల్లా కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి. బి .చంద్రశేఖర్

నల్లగొండ ప్రభాతవార్త .ఫిబ్రవరి 8

ఈనెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను ఈనెల 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీల పరిధిలోని



పబ్లిక్ మరియు ప్రైవేట్ అండర్ టేకింగ్స్ , ఫర్మ్ లలో పని చేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం 1881 కింద చెల్లింపుతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర 6 మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, ఇతర అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు, పబ్లిక్ ప్రైవేట్ అండర్ టేకింగ్, ఫర్మ్ ల లో పనిచేసే ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## సమాజానికి దిక్సూచి రచయితలే !

### ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 08, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి భూతం విమల స్మారక సాహిత్య సంస్థ సంయుక్త నిర్వహణలో శ్రీమతి భూతం విమల స్మారక జాతీయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నల్ల బంగారం కథా సంపుటి రచయిత్రి శ్రీమతి స్వర్ణ కిలారి నగదు పురస్కారం రూ.5116/ లు మరియు జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కృష్ణ కౌండిన్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. సమాజంలో గురుతరమైన బాధ్యత రచయితలదని కవులు రచయితలు నిరంతరం సామాజిక సమస్యల పట్ల స్పందిస్తూ తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు రచయిత అయిన భూతం ముత్యాలు తన శ్రీమతి విమల స్మారకర్థం పురస్కారాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒక రచయితకు పురస్కారాన్ని ప్రధానం చేసే సాహితీ లోకంలో విమలకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించడం ప్రశంసనీయమని అన్నారు జాతీయ పురస్కార స్వీకర్త స్వర్ణ కిలారి మాట్లాడుతూ ఈ పురస్కారం చాలా గొప్పదిగా భావిస్తున్నానని రచయిత్రిగా తనకు మరింత బాధ్యత పెంచినదని తన వంతు కర్తవ్యం గా సామాజిక సమస్యలు ప్రతిబింబించే మరిన్ని రచనలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు కమిటీ చైర్మన్ ప్రముఖ నవలా రచయిత భూత ముత్యాలు, ఆచార్య బన్న ఐలయ్య డాక్టర్ జివి రత్నాకర్ ప్రముఖ జీవకవి మునాసు వెంకట్ ,మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ పగడాల నాగేందర్ ,డాక్టర్ సిద్దంకి యాదగిరి, డాక్టర్ నిమ్మ బాబురావు, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్ ,డాక్టర్ మహమ్మద్ హసేన, అవార్డు కమిటీ కార్యదర్శి గేర నరసింహ, డాక్టర్ సాగర్ల సత్తయ్య ,రామ్ బ్రహ్మాచారి బండారు శంకర్ , మాదగాని శంకరయ్య ,పగిడిపాటి నరసింహ, నిమ్మల భీమార్జునరెడ్డి, రామ్ బ్రహ్మాచారి, పందిరి శ్యాం సుందర్, తరునోజు భీష్మాచార్య, సిలివేరు లింగమూర్తి ,పుప్పాల మట్టయ్య, పరిపూర్ణాచారి, మోత్కూరి శ్రీనివాస్, పందిరి శ్యాంసుందర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవు

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 08, ప్రభాత వార్త:** మున్సిపల్ ఎన్నికల ప్రభుత్వ భవనాలునేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించు కుంటన్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి పరామర్శ

కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు ఉట్కూరి ఏడుకొండలు సోదరుడు ఉట్కూరి పెంటయ్య అకాల మరణంతో ఆ కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు పోగుల నరసింహ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా పెంటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు, ఎరుకల మల్లేష్, యల్మకండి ప్రభాకర్, ఐతగోని సైదులు, ఐతగోని రామకృష్ణ, లింగస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంఎల్ఏ వేముల వీరేశం



**చిట్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కమ్మంపాటి సతీష్ , టిడిపి నాయకులు అర్రూరి సత్తయ్య, వంగూరి నవీన్ తదితరులు తమ తమ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రానున్న రోజుల్లో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ కో ఆప్షన్స్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, ఇబ్రహీం, పాటి నర్సిరెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, లక్ష్మీ నరసింహ, పాటి దివాకర్ రెడ్డి ఉన్నారు.




# 28వ వార్డులో చక్రపాణికి పెరుగుతున్న ఆదరణ

**ఐఎన్‌టియుసి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, మైనింగ్ స్టాఫ్ మద్దతు**

**చక్రపాణికి దళిత సంఘాల ప్రచారం**

**భూపాలపల్లి, ఫిబ్రవరి08, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 28వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో నిలిచిన గడిపే చక్రపాణికి రోజు రోజుకు వార్డు పరిధిలో ఆదరణ పెరుగుతున్నది. కార్మిక కాలనీ అయిన 28వ వార్డులో సింగరేణి కార్మికులను కౌన్సిలర్‌గా గెలిపించుకుంటామని, కార్మికేతరులకు ఎటువంటి అవకాశం కల్పించమని నినాదాలు చేస్తూ కాంగ్రేస్ టికెట్ ఆశించి భంగపడిన గడిపే చక్రపాణికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐఎన్‌టియుసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీగా, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా, కాలనీ వాసులకు సుపరిచితుడైన గడిపే చక్రపాణికి 28వ వార్డులో పూర్తి మద్దతు ప్రకటించారు. ఆదివారం సెలవు దినం కావటంతో పెద్ద ఎత్తున కార్మికులు, కుటుంబ సభ్యులు గడిపే చక్రపాణికి మద్దతు పలికి ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన ప్రచారంలో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్, ఐఎన్‌టియుసి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, భూపాలపల్లి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగరావు, శంకర్, వెంకటేశ్వర్లు, చేరాలు, శ్రీనివాస్, కేటికే 6 ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీ చిరుత లక్ష్మినారాయణ, భూపాలపల్లి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు మేకల సాంబయ్య, మహిమాదాస్, బత్తుల వెంకటేశ్వర్లు, మైనింగ్ స్టాఫ్ నాయకులు మేకల సాంబయ్య, బత్తుల హరినాధ్, మొండయ్య, ఆర్‌వి రావు, కేటికే 1వ గనికి చెందిన ఎస్‌డిఎల్ ఆపరేటర్లు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించగా పెద్ద ఎత్తున మద్దతు కాలనీ వాసులు ప్రకటించారు.

# 18వ వార్డులో కారుకు పెరుగుతున్న జోరు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న గ్యాదంగి తిరుపతి కారు జోరుకు ఇతర పార్టీల అభ్యర్థులు బేజారు అవుతున్నారు. ఎన్నికల తేది ప్రకటించిన అనంతరం నుండి వార్డులో మహిళలు, మద్దతుదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా కాలనీ వాసుల నుండి అపూర్వ మద్దతు లభిస్తున్నది. 18వ వార్డులో గత కొన్నేళ్ల నుండి నివాసం ఉంటున్నందున ఇక్కడి గల సమస్యలు తెలుసు కనుక ఆదరించి గెలిపిస్తే పరిష్కరించుటకు కృషి చేస్తామనే హామీలతో కాలనీ వాసులు ఏకీభవించి తమ మద్దతు ఇస్తున్నారు. కాలనీకి చెందిన పెద్దలు సైతం గ్యాదంగి తిరుపతి పట్ల ఎంతో నమ్మకం ఉంచి ప్రచారంలో పాల్గొంటున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కాలనీకి అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవుటకు కృషి చేయటం జరుగుతుందని హామీ ఇవ్వటం జరుగుతున్నది. కాలనీకి సేవకునిగా పనిచేయుటకు అవకాశం కల్పించాలని గ్యాదంగి తిరుపతి కోరుచున్నారు. ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్యాదంగి తిరుపతి ఓటర్లను ప్రాదేయ పడుతున్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబాలు, కాలనీ వాసుల మద్దతు పూర్తిగా ఉండటంతో గెలవటం ఖాయమని పలువురు భావిస్తున్నారు. అదే విధంగా ముస్లీం, మైనార్టీలు, పద్మశాలీ వర్గంకు చెందిన గ్యాదంగి తిరుపతికి ఆ వర్గం సైతం పూర్తిగా మద్దతు పలకటంతో మరింత బలంను ఇచ్చింది.



# 26వ వార్డులో వార్ వన్‌సైడే

**హస్తం హవాతో రాధక్క గెలుపు ఖాయం**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



పట్టణంలోని 26వ వార్డులో వార్ వన్‌సైడ్‌గా వాతావరణం నెలకొంది. హస్తం హవాతో ఒరుగంటి రాధ ఐలయ్య గెలుపు ఖాయంగా మారింది. కాలనీకి చెందిన అన్ని వర్గాల వారు రాధక్క హస్తం గుర్తుకు మద్దతు ఇస్తున్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాధక్క గెలుపు ఖాయమని కాలనీ వాసులు ముక్త కంఠంతో చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ సింగరేణి కార్మిక కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అనేక సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నందున మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రేస్ గాలి వీస్తున్నది. భూపాలపల్లి పట్టణంలోని 26వ వార్డు ఓటర్లు ఒరుగంటి రాధక్కకే తమ మద్దతు అంటూ వెన్నంటి ఉన్నారు. వార్డులో అభివృద్ధి రాధక్కతో సాధ్యపడుతుందని ధీమా వ్యక్తం చేస్తూ గెలిపిస్తామని ఓటర్లు ప్రతిజ్ఞ చేస్తున్నారు. కాలనీకి సేవకురాలిగా పనిచేయుటకు అవకాశం కల్పించాలని ఒరుగంటి రాధ ఐలయ్య కోరుచున్నారు. ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబాలు, కాలనీ వాసుల మద్దతు పూర్తిగా ఉండటంతో గెలవటం ఖాయమని పలువురు భావిస్తున్నారు.





# చిందిరాలను గెలిపించుకోండి అభివృద్ధికి బాటలు వేసుకోండి

**-ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్**

**-డిసిసి అధ్యక్షురాలు ఉమ**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిందిరాల అరుణ జ్ఞానేశ్వర్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ కోరారు. ఆదివారం వార్డులోని హైమగార్డెన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని చిందిరాలను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే వార్డు మరింత అభివృద్ధి చేందే అవకాశం ఉందని తెలిపారు. అరుణజ్ఞానేశ్వర్ ఎలాంటి పదవి లేకున్నా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని అలాంటి వారికి మనం పదవి అప్పగిస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి చిందిరాల అరుణజ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత 30ఏళ్లుగా రాజకీయ అనుభవం ఉన్న అరుణజ్ఞానేశ్వర్ ఎలాంటి పదవులను ఆశించకుండా ప్రజా సేవే పరమావధిగా భావించి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రచారంలో శరత్, వంకాయలపాటి లెనిన్, బిక్కి వెంకటేశ్వర్లు, సలగుండ్ల రాజేష్, విశ్వనాథం, జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్, రాఘవేందర్ రావు, అశోక్, శంకర్, రవీందర్, శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ విశ్వాసమే... నా విజయానికి మార్గం

**- 27వ వార్డు అభివృద్ధే నా ఆకాంక్ష**

**- విస్తృత ప్రచారంలో జైన రమేష్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 27వ వార్డులో అభివృద్ధి అనే సంకల్పంతో సేవే లక్ష్యంగా.. మీ విశ్వాసమే నా విజయానికి మార్గంగా జైన రమేష్ ప్రచార హోరును ఉత్సాహంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఏరియాతోపాటు, రైల్వేస్టేషన్ ఏరియా, పాతబీట్ బజార్‌లోని ప్రతీ షాపుతోపాటు ఇంటింట వారిని కలిసి కారు గుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవను జీవితలక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటానని, అదే సేవాభావంతో 27వ వార్డులోని ప్రజలందరికి కూడా ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం వార్డులోని సమస్యలను పరిష్కరిస్తు ఉంటానని, ప్రభుత్వ పథకాలు అందరికి అందేవిధంగా కృషిచేస్తానని, వార్డు అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని, మీ విశ్వాసమే నా విజయానికి మార్గంగా వార్డు ప్రజలు సహకరించాలని, వార్డు ప్రజలు సేవేలక్ష్యంగా ఉండే తనకు బీఆర్ఎస్‌పార్టీ కేటాయించిన కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలుపును అందించాల్సిందిగా జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.




## సంక్షేమ పథకాలను
# చూసి ఓటు వేయండి
### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, 1వ వార్డు అభ్యర్థి బెజ్జం పాపరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అభ్యర్థించారు. ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా బాజా భజింత్రీలతో మొదటి వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన, సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వార్డులోని డ్రైనేజీ, రహదారులు, తాగునీటి, స్తంభాలు,వీధి దీపాలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, నిమ్మాని శేఖర్ రావు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
### చెరుకుపల్లి నరేందర్.

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 8.**

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు కౌన్సలర్ కొండపల్లి సరిత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాశబోయిన గణేష్, రావుల సందీప్, రాయల సాయి కుమార్, నిమ్మల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# మీరే నా బలం.. బలగం

**-వార్డు ప్రజలకు అండగా నేనుంటా**
**-కరోనా సమయంలో పలు సేవా కార్యక్రమాలు**
**-34వ వార్డులో గెలుపు దీశగా నీరుటి సురేష్‌నాయుడు ప్రచారం**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మీరే నా బలం.. బలగం అని 34వ వార్డు ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీరుటి సురేష్‌నాయుడు అన్నారు. ఆదివారం 34వ వార్డులో సిపిఎం నాయకుల మద్దతుతో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతి ఓటరును పలుకరించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యకర్తలు స్వచ్ఛందంగా నా వెంట వచ్చి ప్రచారంలో పాల్గొనడం చూస్తుంటే నా గెలుపు ఖాయమైనట్లే అని ధీమా వ్యక్తం చేశారు.



గతంలో కరోనా సమయంలో కుల,మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు నావంతు సహకారాన్ని అందించానని, అనేక మందికి నిత్యవసర సరుకులతో పాటు శానిటైజర్ తదితర వస్తువులను అందజేసి వారిలో భరోసా నింపానని గుర్తు చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిన దగ్గరుండి ప్రాణాలను లెక్కచేయకుండా వారిని ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించేలా వైద్యులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఎలాంటి అధికారం లేకుండానే అనేక సేవా కార్యక్రమాలు చేశానని మున్సిపల్ ఎన్నికల్లో మీరు నాకు అండగా ఉంటే గెలిచిన వెంటనే వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని హామి ఇచ్చారు. గత ప్రభుత్వంలో వార్డులో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వార్డులో పరిస్థితి తయారైందని ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మన వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేలా కృషిచేస్తానని తెలిపారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్, సిపిఎం నాయకులు ఎం.డి అరుణ్, యమగాని వెంకన్న, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు లకావత్ పద్మ, చాంద్ పాషా, ఇమామ్ పాషా, రాజు కృష్ణ, ఉదయ్, సంపత్, ఇమామ్‌జానీ, రషీద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలుచౌహాన్ నీతికి నిజాయికి మారుపేరు

**-ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు న్యాయం**
**-17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం**
**-ప్రచారంలో పాల్గొన్న ఎం.పి బలరాంనాయక్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. నీతికి నిజాయితికి బాలుచౌహాన్ నిలువెత్తు నిదర్శనమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఎం పార్టీ బలపర్చిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడు బాలుచౌహాన్ గెలుపుకై ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని



ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ గతంలో అతివృష్టి సమయంలో బాలుచౌహాన్ అనేకమంది ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు బీద ప్రజలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశాడని కొనియాడారు. బాలుచౌహాన్ లాంటి నాయకున్ని గెలిపించుకుంటే మీ వార్డును సుందరీకరణ చేస్తాడని వార్డులోని సమస్యలన్నింటిని తన సమస్యలుగా భావించి పరిష్కంచే వ్యక్తి బాలుచౌహాన్ అని తెలిపారు. 17వ వార్డులో బాలుచౌహాన్ నిలబడడం ఓటర్ల అదృష్టమని బాలు చౌహాన్‌ను వార్డులో గెలిపిస్తే మున్సిపల్ పీఠం దక్కించుకొని 17వ వార్డుకు అధిక నిధులు కేటాయించి మున్సిపాలిటిలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతాడని తెలిపారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే బాలుచౌహాన్ విజయం ఖాయమైందని ఇప్పుడు అధిక మెజార్టీ కోసమే ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ వీరన్న, గుగులోతు వెంకట్‌నాయక్, లింగాల వీరభద్రం, వంకాయలపాటి రామారావు, తేజావత్ శంకర్, ప్రసాద్, భీమానాయక్, లింగన్న, సత్యమనోరమ, రాజమ్మ, రంజిత్, సుజాత,



విజయ, సిపిఎం నాయకులు తోట శ్రీనివాస్, తోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి**
**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**
**టి పి సి సి ఉపాధ్యక్షురాలు**
**అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**తొర్రూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 09వ 12వార్డు లలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పంజా కల్పన, కేతావత్ శ్రేయ ఉమేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. 09, 12వ వార్డుల్లో నెలకొన్న స్థానిక సమస్యలను, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు చేతి గుర్తు పై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే పర్యటనతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## ప్రమాదవశాత్తు గడ్డివాము -డ్రిప్‌పైపులు సోలార్‌కంచెమిషన్ దగ్ధం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ప్రమాదవ శాత్తు గడ్డివాముతో పాటు డ్రిప్ పైపులు, సోలర్ కంచె మిషన్ దగ్ధమైన ఘటన బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లిలోని పుల్లగుడ వ్యవసాయ బావి వద్ద చోటుచేసుకుంది. లింగంపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన కార్తిక్ తన వ్యవసాయ పొలంలోని దొడ్డిలో పశువులకోసం గడ్డిని నిల్వచేశాడు. శనివారం ప్రమాదవశాత్తు గడ్డివాములకు మంటలు అంటుకున్నాయని, కాగా, అప్పటికే గడ్డివాముతోపాటు డ్రిప్ పైపులు, సోలర్ కంచె మిషన్ పూర్తిగా దగ్ధమైందన్నారు. దీంతో దాదాపు రూ.లక్ష ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు మేడబోయిన కార్తిక్ వాపోయాడు. తనకు గిట్టని వ్యక్తులు మంటలు అంటించారని అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలియచేశారు.

## సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక



తరిగొప్పుల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిదిలోని మాన్సింగ్‌తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ కత్తుల కొమురయ్య, జాల్బాయ్‌తండా సర్పంచ్, సేవాలాల్ సేన మండలధ్యక్షుడు సభవత్ అల్పతి నాయక్ ఆధ్వర్యంలో సేన గ్రామ అధ్యక్షుడుగా లకావత్ సురేష్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతీఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ, గిరిజన లాంబాడా ల ఆత్మ గౌరవం, హక్కుల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, తమ ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ స్పూర్తితో బంజారా సమాజాభివృద్ధికి పాటు పడతానన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



కొడకండ్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్‌కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 12న సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ సంస్థ టీజీపీ ఎంప్లాయిస్ వర్కర్స్‌యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రాంచందర్ కోరారు. కొడకండ్ల మండలకేంద్రంలోని జీపీ సిబ్బందితో కలిసి ఆదివారం ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని, దాని స్థానంలో తెచ్చిన విబిబి రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి బత్తిన వెంకన్న, కొడకండ్ల మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసాచారి, జీపీ సిబ్బంది అందె ఎల్లమ్మ, గుగులోతు మంజ్య, అందె లక్ష్మీ, అందె లక్ష్మణ్, దాసరి రాములు, ఇరుగు ప్రవీణ్, ముక్కెర సోమయ్య, అనంతోజు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన ఎస్ఐ నరేష్



రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

ఇటీవల సిఎం కప్ సెకండ్ ఎడిషన్‌లో భాగంగా స్టేషన్‌ఘనపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గస్థాయిలో వివిధ క్రీడఅంశాల్లో పాల్గొని విజేతలుగా నిలిచినటువంటి రఘునాథపల్లి మండలం వెల్ది క్రీడాకారులను ఎస్ఐ డి.నరేష్ సన్మానించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగే క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన మండలానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఎస్ఐ కొనియాడారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



కొడకండ్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

కొడకండ్ల గ్రామానికి చెందిన గజ్జి వెంకన్న యాదవ్ ఆదివారం ఆకాలమరణం చెందారు. ఈవిషయం తెలుసుకున్న సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ వెంకన్న భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మసురం రవిందర్, ఏఎంసీ డైరెక్టర్ బత్తులవెంకన్న, వార్డు సభ్యుల్లు, కోటరాజు, అందె అరుణ్, ఎల్లంల కిష్టయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి - ఎస్ఐ డి.నరేష్ యాదవ్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ఇతర యువతకు మార్గదర్శంగా, క్రమశిక్షణ అనే సంకల్పంతో తన లక్ష్యంవైపు దూసుకెళ్లేవాడే అసలైన క్రీడాకారుడని రఘునాథపల్లి మండల ఎస్ఐ డి.నరేష్ యాదవ్ సూచించారు. ఆదివారం మండలంలోని వెల్ది గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామఆర్థిక దాతల సహకారంతో ఏర్పాటు చేసినటువంటి మండల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ సింగిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ నా వంతు సహకారంగా వెల్ది గ్రామంలో మండలస్థాయి టోర్నమెంట్లో విజేతగా నిలిచిన క్రీడాకారుల జట్లకు కబడ్డీ దుస్తులు ప్రధానం చేస్తానని తెలిపారు. యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ప్రతీ క్రీడాకారుడు కూడా వందమంది క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచి గ్రామంలో మత్తు పానీయాలకు, డ్రగ్స్‌కు దూరమయ్యే విధంగా చూడాలని ఎస్ఐ యువతకు సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో వెల్ది ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డ్ మెంబర్లు జీడిగంటి నాగరాజు ఎడ్ల అశోక్, సింగపురం తిలక్ యువత పెంతల సందీప్, ద్యావర శ్రీనివాస్, యెంగళి. శివశంకర్, జీడికంటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఎన్నికల కౌంటింగ్‌కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ - ఏసీపీ అధికారులు



జనగామ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఆదివారం జనగామ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టే భద్రత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు విధానం, ఎన్నికల నిబంధనల అమలు తదితర అంశాలను వారు సమగ్రంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నిక అనంతరం కౌంటింగ్ ప్రక్రియ శాంతియుతంగా నిర్వహించే ఏర్పాట్లు పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణరెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు - డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి

జనగామ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షలు ఆదివారం ఏడవరోజు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కె.జితేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏడుకేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం జనరల్ పరీక్షలకు మొత్తం 287మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరు కాగా, 286మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి మొత్తం 270మంది విద్యార్థులకు గాను 34మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 236మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన జనరల్ పరీక్షలకు మొత్తం 217మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరు కాగా 216మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి 291మంది విద్యార్థులకు గాను 21మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 270మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జనగామలోని పరీక్షాకేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి, జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఈసీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు.

## ఇంటింటికి వ్యక్తిగత ప్రమాద బీమా

బచ్చన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పడమటికేశ్వపూర్ శివారు గ్రామాలలో ఎర్రగుంట్ల, జయాలలో 18సంవత్సరాలను నుండి 59 సంవత్సరాల వరకు నిండినా ప్రతి వ్యక్తికి రూ.2లక్షల ఉచిత ప్రమాద బీమాను సర్పంచ్ ఎర్రొల్ల విజయ తనసొంత ఖర్చుతో చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రొల్ల విజయ, ఉప సర్పంచ్ తాడెం నరేందర్, వార్డు మెంబర్ బరుగు మంజుల, వార్డు మెంబర్ గీద్దల రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల మహాదేవ్, రాజాపేట గోపాల్, వనం బాల కిషన్, గడిల భాస్కర్ రెడ్డి, గంగారమైన కనకయ్య, గీద్దల బాలకిషన్, సేరి యాదగిరి, గిద్దల భాస్కర్, వేముల చెందు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడేమ్ మల్లేశం అన్నారు. మోదీ నాయకత్వంలోని ఎన్.డి.ఎ. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బీహార్ ఎన్నికల పర్యవసానంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు. 80 కోట్ల మంది ప్రజలు 5 కిలోల ఉచిత రేషన్‌పై ఆధారపడటం, కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజల యొక్క దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజారిటీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించినప్పటికీ, సంప్రదింపుల కోసం ట్రేడ్ యూనియన్లు చేసిన విజ్ఞప్తులను పట్టించుకోనప్పటికీ, ఈ కోడ్‌లను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించనప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంటుందన్నారు. కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.



నిజం ఏమిటంటే, భారతదేశంలోని అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందన్నారు. భారతదేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవి. చాలా తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. వారికి చట్టపరమైన హోదా ఉందన్నారు. ఈ కోడ్‌ల ప్రకటన ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు ఇప్పటివరకు కార్మికులు బలవంతంగా సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. యూనియన్‌గా ఏర్పడటానికి, పోరాడటానికి కష్టపడి సాధించుకున్న హక్కులపై ఈ కోడ్‌లు దాడి చేస్తాయన్నారు. కార్మికులపై కార్పొరేట్ దాడికి మరింత ఊతమిస్తాయన్నారు. ఉద్యోగాల్లోకి తీసుకోవడం, తీసివేయడం (హెయిర్ అండ్ ఫైర్), నిరవధిక పని గంటలు, ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్‌లు చాలా కాలంగా ఒత్తిడి చేస్తున్నాయన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న సంపూర్ణ దారుణమైన దాడి. ఇది కార్పొరేట్‌ల సేవలో ఉంది. ఇది అడవులు, ఖనిజ సంపదను కార్పొరేట్‌లకు అప్పగించడానికి ఉద్దేశించిన ప్రయత్నాలకు తోడుగా సాగుతోంది. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు భైరబోయిన ఐలయ్య, రుద్రారపు ఎల్లన్న, రొట్టె మెరుగు జనార్ధన్ మంద మల్లయ్య, పోషన్న, బాస రాజేందర్, బొల్లివేన రమేష్, రాజు, ఏకాంబరం, శ్రీను చింతం యాకన్న, బొల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీను పోశాలు రవి , రమేష్, రాజు లింగన్న రాజేందర్ మొగిలి బద్రు రవి ఐలయ్య సదానందం సది బద్రు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట విప్లవాల గడ్డ

**నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

నర్సంపేట ప్రాంతం ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట, విప్లవాల గడ్డ అని తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని ఉర్రూతలుగించిన ఘనత ఈ ప్రాంతానిదని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటిఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డు షో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కాలేజిని నర్సంపేటకు తెచ్చిన ఘనత అని అదే విధంగా నర్సింగ్ కాలేజీల మంజూ రి గ్యాస్ పైప్‌లైన్ వేసి ఇంటింటికి గ్యాస్ అందించిన గొప్ప నాయకుడన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పోరాట పటిమను చూపి రాష్ట్ర సాధన కోసం ఎంతో కష్టపడ్డాడని ఈ ప్రాంత మహిళలు రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులని ఇలాంటి నర్సంపేటలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలం అయ్యాయని మహిళలకు ఇస్తామన్న రూ.2500 4వేల పెన్షన్ రైతుబంధు, తులం బంగారం, అమలుకు నోచుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డి, తెలంగాణ తల్లి కిరీటాన్ని, నగలను దోచుకున్న వ్యక్తి అని ఆయనకు మహిళల పట్ల ఎలాంటి శ్రద్ధ లేదని, వారికి అమలు చేయాల్సిన పథకాలను తుంగలో తొక్కాడన్నారు. దండుపాలం దొంగల లాగా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, వ్యవసాయాన్ని, వ్యాపార రంగాన్ని, రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీసి రాష్ట్రాన్ని ఆగం చేశారన్నారు. మరోసారి కాంగ్రెస్‌కు ఓటు వేసి తప్పు చేయకూడదని, వచ్చే మూడేండ్లలో బీఆర్ఎస్ సర్కారు వస్తుందని ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని, ఇప్పుడున్న పాలకులు కాంట్రాక్టుల



పేరుతో దోచుకుంటున్నారన్నారు. నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం 60 కోట్ల నిదులు మంజూరి చేయిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఓడిపోవడం వల్ల తనపై గెలిచిన ఎమ్మెల్యే జీవోలు మార్చి కాంట్రాక్టులు దక్కించుకొని పనులు చేస్తున్నాడన్నారు. ఈ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని ఐదేండ్ల పాలనలో రెండేండ్లు కరోనాతో పోరాడటమే సరిపోయిందని, మూడేండ్లలో నర్సంపేట అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. కాంగ్రెస్ నాయకులు అసభ్య పదజాలం, గుండాయిజం, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికలలో వారికి గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మునిగాల వెంకటరెడ్డి, రవీందర్‌రావు, పెద్ది స్వప్న, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, 30 వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# బాధితులకు మోకు దెబ్బ నాయకుల పరామర్శ

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుడి కుటుంబాన్ని మోకు దెబ్బ నాయకులు ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సారంగం గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నర్సంపేట పట్టణానికి చెందిన గణేష్ బుక్ స్టోర్ యజమాని సట్ల చెన్నమల్లయ్య గౌడ్ సతీమణి యశోదల పార్థీహ దేహల పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాగా నర్సంపేట మండలం ముతోజిపేట గ్రామానికి చెందిన బూర సుధర్శన్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని



వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వందెద్దుల సాంబయ్య గౌడ్, చెన్నారావుపేట మండలం మోకుదెబ్బ అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, ఎ[illegible] ముగ్దంపురం సర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్, గండు రవి గౌడ్, సొల్తీ సునిల్ గౌడ్, అనిల్ గౌడ్, మచ్చిక మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుని కుటుంబానికి పరామర్శ



**దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మిట్టగడపల వెంకటయ్య తొమ్మిది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి యొక్క కుటుంబ సభ్యులను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మహ్మదాపురం గ్రామ సర్పంచ్ గోగుల శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వారి యొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణంరాజు, క్లస్టర్ ఇంచార్జ్ గోగుల ప్రకాష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలడుగుల రాజయ్య, వార్డు సభ్యులు పాలడుగుల ప్రశాంత్ రెడ్డి లతా, అశోక్, ప్రధాన కార్యదర్శి మురారి గోవర్ధన్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు పాలడుగుల రామచంద్రు, మారెల్లి సురేష్, ఆడెప్ గోవర్ధన్, కామ వేణు, రంపిశ శివాజీ, పొన్నం రాంబాబు, బొడిగా ఐలయ్య, శ్రీను, ఎడ కుమారస్వామి, గంధం సమ్మయ్య, కీసర స్వామి, ఎలగంటి పాపయ్య, రమేష్, సదానందం, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని శివాజీ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుస్సారీ రాజేశ్వర్ రావు కవితల కుమార్తె సారీ ఫంక్షన్‌కి నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగె నర్సింగరావు శివాజినగర్ సర్పంచ్ సుకినే నాగరాజులు హాజరై ఆశీర్వదించారు. వీరితో పాటు చలపర్తి సర్పంచ్ కోటగిరి భాస్కర్, గుడ్డెల్గులపల్లి సర్పంచ్ జంగిలి రాజు మాజి మండలయూత్ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ శివాజినగర్ గ్రామ అధ్యక్షులు అధ్యక్షులు సుకినే శ్రీనివాస్ గ్రామ ఉపసర్పంచ్ బస్సారీ రామారావు యూత్ నాయకులు ప్రతీష్ బస్సారీ హరీష్ తిరుమలరావ్ మోర్తల గణేష్ కర్ణాకర్ వార్డు మెంబెర్స్ కాలే వాణి శ్రీనివాస్ బూర్గుల రాజేశ్వర్రావు బోరగని రజిత బొల్ల స్వామి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన అంగిరిక రతీష్ మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ పార్టీ తరఫున 11వేల రూ. ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ బుస్సారి రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి బుస్సారి మనోహర్‌రావు, వార్డ్ మెంబర్లు, మాజీ ఉపసర్పంచ్ గణేష్,మాజీ వార్డ్ మెంబర్ రజిత, రామారావు తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే 420 వ్యవహారం

**మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెండెంట్ కేటీఆర్**

వర్ధన్నపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అమలుకు సాధ్యం కానీ 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెండెంట్ కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్బంగా ఆదివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బాగంగా అంబేద్కర్ సెంటర్లో బీఆర్ఎస్ 12 మంది అభ్యర్ధుల తరుపున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేటీఆర్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో ఒక దొంగ ఒక పోలీస్ను నిలబెట్టి ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారులోకి వచ్చారని అన్నారు. చెప్పులు క్యూ లైన్లలో పెట్టి యూరియా కోసం గోస పడే పాత రోజులు తెచ్చిందని హేద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల డ్రామాలకు మోస పోయి మళ్ళీ కాంగ్రెస్ కి ఓటు వేయొద్దని హితువు పలికారు. గతంలో కేసీఆర్ హామీ ఇవ్వకుండా ప్రజలకు చాలా పథకాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఉన్న దవాఖానను వంద పడుకల పేరుతో తరలిస్తున్నారు. ఇటు వంటి దొంగలకు ఓటు వేసి గెలిపించి మోస పోకుండా బీఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. తండాలను మున్సిపాలిటీ నుంచి తీసి గ్రామ పంచాయతీలుగా చేస్తామని చెప్పుతున్నారు. పంచాయతీ ఎన్నికలు కాకముందే అ పనిచేయాలి ఇప్పుడ ఎన్నికల ముందు మళ్లి గిరిజన సోదరులు మోసం చేస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్రంలో వచ్చేది బిఆరెస్ ప్రభుత్వమని మీకు తండాలు మున్సిపాలిటీలో ఉండడం ఇష్టం లేకపోతే తప్పకుండా గ్రామపంచాతీలుగా చేస్తానని హామి ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పి బిఆర్ఎస్ నాయకులను గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట మున్సిపాలి అబివృద్ధి చెందింది అంటే అది బీఆర్ఎస్ హాయాంలోనే, కాంగ్రెస్ నాయకులు రెండు ఏండ్లలలో తట్టెడు మట్టితీయకపోగ గత ప్రభుత్వం చేసిన పనులు అపిందన్నారు. వర్ధన్నపేట అభివృద్ధి పై అంబేద్కర్ సెంటర్లో చర్చకు సిద్దం అంటున్నావుగా ఆ సెంటర్ అభివృద్ధి చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అది మీ కండ్ల ముందు ఉంది దయచేసి మీకు చేతులెత్తి నమస్కరిస్తున్న నీలో ఒకడిగా ఈ నియోజకవర్గ పెద్ద జీతగానిలాగా ఏ విధంగా పనులు చేసామె మీ అందరికీ తెలుసని అన్నారు. డబ్బున్నవారికి టికెట్ ఇచ్చి మరి గెలవాలని చూస్తున్నారు. ఓటు కొనుగోలు చేయాలని చూస్తున్నారు. మరి ఇక్కడ మన 12 మంది అభ్యర్థులు గెలిస్తే రేపు కేసీఆర్ గెలిచినట్టే ముఖ్యమంత్రి గా గెలిచినట్లే ఆలోచన చేయండి అగం కాకండి అని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల వెంకటేశ్వర్లు, 12మంది అభ్యర్ధులు, ఎన్నికల ఇన్ చార్జి మెట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళా వైభవాన్ని చాటిన అల్ఫోర్స్ "విహారి"

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువలపై అవగాహన కల్పించడమే కాకుండా వాటిని అమలుపరిచే విధంగా ప్రోత్సాహం అందించాలని ప్రముఖ నేపథ్య గాయని అదితీ భవరాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ ప్రాంగణంలో "విహారి" పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఏకాగ్రతతో సాధన చేసి పట్టు సాధించి వివిధ పోటీ పరీక్షలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేయాలన్నారు. ప్రత్యేకంగా యువకులకు చాలా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. యువత చదువు పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధమై విజయాలను నమోదు చేయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్న విద్యా విధానాలు చాలా ప్రశంసనీయమని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ స్థానాలలో స్థిరపరిచారని కొనియాడుతూ నరేందర్ రెడ్డి కృషి తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దోహదపడుతుందని ప్రశంసించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు ఆలోచింపచేసాయి."అల్ఫోర్స్ విద్యాసంస్థల విజయ ప్రస్థానాన్ని" నృత్య రూపంలో ప్రదర్శించిన తీరు అత్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## కొట్లాడి టిక్కెట్ ఇప్పించా

**గెలిపించే బాధ్యత గ్రామస్తులదే**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కొట్లాడి 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి మమతమల్లేశం కు టిక్కెట్ ఇప్పించానని, తన శ్రమ వృథా కాకుండా ఆమెను గెలిపించుకోవాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తులపైన ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడవ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి 1250 మంది ఓటర్లు మాత్రమే ఉన్న సదాశివపల్లి టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరిస్తే పట్టుబట్టి బండి మమతకు కాంగ్రెస్ టికెట్లు ఇప్పించానన్నారు. సదాశివ పల్లి ప్రజలంతా ఏకమై ఆమెను గెలిపిస్తారనే నమ్మకంతోనే మమతకు సీటు ఇప్పించినట్లు ఆయన వివరించారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని, కన్నతల్లి లాంటి ఊరుకు సేవ చేసే అదృష్టం బండి మమతకు దక్కిందని ఆయన చెప్పారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ఏకమై అఖండ మెజార్టీతో మమతను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఒక్క ఓటు కూడా వృథా కాకూడదని, చేతి గుర్తుకు ఓటు వేసి మమతను ఆశీర్వదించాలని కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ను గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సదాశివపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచే కాకుండా సుడా నిధులతో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. బండి మమతను కార్పొరేటర్ గా గెలిపిస్తే ఈ గ్రామానికి అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తానని చెప్పారు. మమతను సదాశివపల్లి ప్రజలు గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందని, ఆ నమ్మకాన్ని వమ్ము కాకుండా చూడాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తుల పైననే ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమతను గెలిపించడం ద్వారా సదాశివపల్లి గ్రామస్తులు అభివృద్ధికి బాట వేయాలన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శూన్యమని విమర్శించారు. గత పాలకులు ఏమి అభివృద్ధి చేశారో చూసామన్నారు. ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని, సన్న బియ్యం ఇవ్వలేదని, రైతు మాఫీ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ కార్పొరేటర్ గా మమతను గెలిపించుకోవడానికి సదాశివపల్లి ప్రజలు కంకణబద్ధులు కావాలని ఆయన కోరారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత, డివిజన్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశం, మానకొండూర్, శంకరపట్నం,తిమ్మాపూర్,గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్య గౌడ్, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వెంకటేశ్వరుని దేవాలయం నిర్మించాలని కేంద్రమంత్రి కి వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు ఆలయం నుండి అనుమతులను ఇప్పించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కుల సంఘాల నాయకులు చీకట్ల లచ్చయ్య కటకం భూమయ్య తదితరులు కోరారు గతంలో ఆదరణకు నోచుకున్న కళ్యాణమండపం నేడు నిరాధారణకు గురైందని మిగిలిన స్థలములో వెంకటేశ్వరుని దేవాలయాన్ని నిర్మిస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుందని కోరారు ఈ సందర్భంగా బండి సంజయ్ తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి అనుమతులను ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు

## మృతిని అంత్యక్రియలకు ఆర్థిక చేయుత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని తగురు మామిడికుంటకు చెందిన లింగంపల్లి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా పలువురు ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు సభ్యులు వడ్డూరి సరిత శ్రీనివాస్ రెండో వార్డు అభ్యర్థులు కొట్టే సునీత అశోక్ దంపతులు కొట్టే విజయ్ లు నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు మృతుని ఆర్థిక పరిస్థితి బాగాలేని విషయం తెలుసుకొని మీరు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు సంతాపం తెలిపి కుటుంబ సభ్యు లను ఓదార్చారు ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు

## అక్షయ విద్యార్థికి రాష్ట్ర రైసింగ్ స్టార్ అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రైసింగ్ స్టార్ అవార్డు లభించింది ఈ మేరకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీలలో పాఠశాలకు చెందిన ప్రవస్థి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికయి హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి రైజింగ్ స్టార్ అవార్డును అందుకున్నారు ఈ మేరకు విశ్వం ఎడ్యుకేషన్ డైరెక్టర్లు అవార్డును ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు విద్యుత్ తో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్కు దీటుగా విద్యను అందిస్తున్నామని అన్నారు




# క్రమశిక్షణ నిబద్ధతతోనే యువత ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు సహజసిద్ధత ఉంటేనే యువత శిఖరాలకు అధిరోహించగలరని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో "యూత్ ఫర్ సేవా‌సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిగురు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక, సాహిత్య, సృజనాత్మక ప్రతిభా వికాసానికి ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యతో పాటు విలువలు,




సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఆత్మన్యూనతను విడిచిపెట్టి, మనలో ఉన్న ప్రతిభను బలంగా మలచుకొని భవిష్యత్ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్ర మాట్లాడుతూ, ఆసక్తి, అభిరుచి విద్యార్థిని ముందుకు తీసుకెళ్లే ప్రధానశక్తులన్నారు. మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ ప్రారంభంలో భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. రమ, డాక్టర్ కె. మమత, మండల శ్రీనివాస్‌తోపాటు ఎల్లంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రాంగణ నియమాకాలలో కేయూ విద్యార్థులకు ఉద్యోగాలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీలో ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాంగణ నియమాకాల లో వివిధ కంపెనీలలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యుజిసి నెట్ అర్హత పరీక్ష విజేతలకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



డిసెంబర్ - జనవరి నెలలో నిర్వహించిన జాతీయస్థాయి అర్హత పరీక్షా విజేతలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అభినందించారు. వీరిలో 7గురు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఒకరు ఫార్మసీ, ఒక్కరు ఎకనామిక్స్, 6గురు సోషియాలజీ లో ఉన్నారు. వీరివెంట ఎకనామిక్స్ విభాగ అధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్, సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎం. స్వర్ణలత, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య జే. కృష్ణ వేణి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులుతోపాటు సిబ్బంది ఉన్నారు.

## ఈ నెల 12 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### టీబీజీకేస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి. ప్రభాకర్ రావు

మణుగూరు ప్రభాతవార్త ఫిబ్రవరి08: కేంద్ర ప్రభుత్వం విధించిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు పరచాలని డిమాండ్ తో పాటు సింగరేణి లో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు భాగస్వాములై జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేస్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి ప్రభాకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే సింగరేణి యాజమాన్యంకు సమ్మె నోటీసు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ నెల 12న తలపెట్టిన ఒక రోజు సమ్మె లో టీబీజీకేఎస్ యూనియన్ కార్యకర్తలు, నాయకులు, సింగరేణి కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కేయూలో విద్యార్థులకు క్రికెట్ అథ్లెటిక్ పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో సంత్‌సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా బంజారా గిరిజన విద్యార్థులకు క్రికెట్ అథ్లెటిక్ పోటీలను కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కేయూ బంజారా గిరిజన విద్యార్థులందరూ విద్యతోపాటు శారీరక దృఢత్వం, వ్యాయామ విద్య ఆటలతో సోదరభావాన్ని పెంపొందించి సేవాలాల్ ఆశయసాధన కోసం ప్రతిఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ సేవాలాల్ టోర్నమెంట్లో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని, విద్యతోపాటు విజ్ఞానాన్ని, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య ఈసంనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ రమేష్, జవహర్, రాజు నాయక్, మురళి నాయక్, సంతోష్ నాయక్, కేయూ విద్యార్థులు పవన్ నాయక్, శ్రీను, వెంకన్న, సచిన్, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08: సామాజికంగా చైతన్య వంతులైన యాదవ యువత అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అశ్వాపురం ఇంచార్జ్ ఎంపీడీవో ముత్యాల రావు ఆకాక్షి ంచారు. ఆదివారం మల్లెల మడుగు రైతు వేదిక ప్రాంగణం లో జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలో ని యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ కు అయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. క్యాలెండర్ ఎంతో అందంగా, సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లు ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏటిడబ్ల్యూ. తుప్పతూరి వీరసోములు, సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై దృష్టి పెట్టాలని, ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జర్నలిస్ట్ వెలమ రాజేందర్ మాట్లాడుతూ యాదవ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతీ యాదవులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అప్పటికే అభివృద్ధి చెందిన యాదవులు అభివృద్ధి చెందాల్సిన యాదవులకు చేయూతనందించాలని కోరారు. క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా ఒక్కటైన యాదవ యువత ఈ ప్రాంత యాదవుల అభివృద్ధి కొరకు చేసే కార్యక్రమాలకు ఒక ప్రణాళిక రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘ పెద్దలు, యువత, దేవరపు శ్రీనివాస్, తూము చిన్నవీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న, దారపు శ్రీను, పసుల లింగయ్య ,తూము కళాధర్, తదితరులున్నారు.

## నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 8.



బయ్యారం మండల కేంద్రంలోని కమ్మ కళ్యాణ మండపంలో బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ క్యాష్ ఇంచార్జ్ బీమానబోయిన నాగరాజు కుమారుడు, కూతురి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ లో పాల్గొన్న బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ, బీరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్, మోడీ దిష్టిబొమ్మలు దగ్ధం

గార్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:




అమెరికా ముందు మోకరిల్లి దేశ రైతాంగ ప్రయోజనాలను తాకట్టు మోడీ తకట్టు పెట్టారని నిరసిస్తూ ఆదివారం మండలంలోని మద్దివంచలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గౌని మల్లేశ్ మాట్లాడుతూ బీజేపీ ప్రజా సంక్షేమాన్ని, దేశ ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పోరేట్ సంస్థలకు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద శక్తుల ప్రయోజనాల కోసమే తమ పాలనను కొనసాగిస్తుందని అందులో భాగమే అమెరికాతో వాణిజ్యం పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. బీజేపీ దేశ ప్రజలను మోసం చేస్తుందని ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెకు జాతీయ రైతు సంఘాల వేదిక మద్దతు ఇస్తుందని అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, అఖిల, రంగారావు, గౌని భద్రయ్య, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, బోలేషా, ఫకీర్ అహ్మద్, వెంకన్న, శ్రీను, రోశయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

గార్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ఇటీవల కాలంలో తండ్రిని కోల్పోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న స్నేహితున్ని తోటి స్నేహితులు ఆదుకున్నారు. ఆదివారం గార్ల మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన మునగాల అవినాష్ తండ్రి నాగభూషణం మృతితో ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా పరిస్థితిని తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న 2009విశ్వశాంతి హైస్కూల్ పదోవ తరగతి స్నేహితులు మేమున్నామంటూ భరోసాగా 33,500 జమ చేసి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరి ప్రశాంత్, వెంకటేష్, సురేష్, కోటేష్, సందీప్, రాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా...ఇనుగుర్తి చిన్న ముప్పారం రోడ్డు

**భారీ వర్షాలకు కోతకు గురై**

**పూర్తిగా దెబ్బతిన్న వైనం**

**పట్టించుకోని పాలకులు,**

**సంబంధిత అధికారులు**



**ఇనుగుర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి గ్రామానికి వెళ్లే దారి అది. వందలాది మంది ప్రజలు, నిత్యం రైతులు, వ్యవసాయ కూలీలు, తండాల ప్రజలు, వాహనాదారులు ప్రయాణించే ప్రధాన మార్గం. కానీ నేడు ఆ రోడ్డును చూస్తే 'ఇది రహదారా లేక మృత్యువుకు 'పేరా?' అనే సందేహం కలగక మానదు. ఒకవైపు డిజిటల్ ఇండియా, స్మార్ట్ విలేజ్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్నా, మరోవైపు గ్రామాలకు వెళ్లే కనీస రహదారులు కూడా నేడు అధ్వానంగా తయారయ్యాయి. ఇనుగుర్తి మండల కేంద్రం నుంచి చిన్న ముప్పారం వెళ్లే దారిని చూస్తే ఎవరైనా సరే గుండెలు బాదుకోవాల్సిందే. రోడ్డుకు ఇరువైపులా కోతకు గురై, ఎప్పుడు ఏ వాహనం బోల్తా పడుతుందో తెలియని దయనీయ స్థితిలో ఈ మార్గం ఉంది. పెద్ద పెద్ద గుంతలతో సగానికి ధ్వంసమైన రోడ్డుతో.. అత్యంత ప్రమాదకరంగా మారి, ప్రయాణికుల పాలిట శాపంగా



పరిణమించింది. అసలే సింగిల్ రోడ్.. అందులో గతంలో రోడ్డు పోసిన కాంట్రాక్టర్ అత్యంత నాణ్యతా లోపంతో నిర్మాణం చేయడం వల్లనో ఏమో! అక్కడక్కడ పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందిగా ఉండేది. అందులో అలాంటి రోడ్డు గత ఏడాది కురిసిన అతి భారీ వర్షాలకు భారీగా దెబ్బతిన్నది. రోడ్డు కింద ఉన్న మట్టి కొట్టుకుపోయి, తారు రోడ్డు కేవలం గాలిలో తేలుతున్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాగుల వద్ద, మలుపుల వద్ద రోడ్డు సగానికి పైగా కుంగిపోయింది. రాత్రి సమయాల్లో ఈ దారిలో ప్రయాణించడమంటే యముడితో పోరాటం చేయడమే. సరిపడా వీధి దీపాలు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో కొత్తగా వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

# తొర్రూరు వార్త

## దేశ వ్యాప్త సమ్మె లో పాల్గొనండి

**జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్**

**వరంగల్ సిటీ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని బిఆర్ఎస్ కేవిఎస్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ అన్నారు.కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు,వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ నూతన చట్టం తో మోసం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి ఫిబ్రవరి 12న ప్రతి ఒక్క కార్మికుడు పూనుకోవాలని కోరారు.నూతన కార్మిక చట్టాలతో బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం వారి సొంత లాభాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారని అన్నారు.నాలుగు లేబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వరంగల్ జిల్లా కార్మిక వర్గం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని రాజేందర్ పిలుపునిచ్చారు.

# ఇది దొరల ప్రభుత్వం కాదు

**ప్రజా ప్రభుత్వంప్రజా ప్రభుత్వాన్ని**

**ఆశీర్వదించండి**

**మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లేసి**

**గెలిపించండి**

**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ**

**శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**(పరకాల ప్రభాత వార్త )**

ఇది దొరల ప్రభుత్వం కాదు ప్రజా ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పరకాల పట్టణంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తో కలిసి కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాడు దొర పాలన చూశారు, రేపో మాపో రంగు రంగు కండువాలతో వచ్చి మాయమాటలు చెబుతారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా మీ వద్దకు వచ్చే గులాబీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పదేళ్ల కాలం పాటు అధికారంలో ఉండి కూడా పేద ప్రజల కనీస అవసరమైన గృహ నిర్మాణాన్ని గత పాలకులు విస్మరించారని ఆయన మండిపడ్డారు. ఒక్క పేదవాడికి కూడా ఇల్లు ఇవ్వలేని వారు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు. బేరస్ పార్టీ ఏ అధికారం ఉందని మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తారని, ఓటు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అభివృద్ధి చేసే భద్రత కూడా మాదే అని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రెండు దఫాలుగా రూ. 35 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తానని అన్నారు. త్వరలోనే 100 రకాల ఆస్పత్రి ప్రారంభిస్తామని, మైనారిటీ సోదరులకు షాది ఖాన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పరకాల లోని కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 22 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి, ప్రజా ప్రతినిధులు, అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**



ఇటీవల తాటిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు పడి మరణించిన గీత కార్మికుడు సుదగాని నాగయ్య కుటుంబానికి చిన్నముప్పారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలందరూ కలిసి సేకరించిన 13 వేల రూపాయల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయిలీ భవానిశేఖర్, ఉపసర్పంచ్ మల్లం ఐలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నామాల మహేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండా వెంకన్న, మాజీ సర్పంచ్ దర్శనం బిక్షపతి, సీనియర్ నాయకులు రాయిలీ గంగాధర్, కారుపోతుల సుమన్ గౌడ్, కాలేరు లక్ష్మీ కనర్సు, గుండా వేణు, బొమ్మరబోయిన ఎల్లయ్య, వార్డు సభ్యులు విస్సంపల్లి సాయికుమార్, దర్శనం లక్ష్మీ యాకయ్య, సోషల్ మీడియా ఇంచార్జి శల్వ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సభకు భారీగా తరలిన**

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 8**

భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన ఈ సభకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సభకు నీరుకుళ్ల గ్రామం



నుండి కిన్నెర రాజేందర్, అర్షం కుమారస్వామి, పొనుగోటి సత్యం, నీల రాజు, ఎన్నపురెడ్డి నాగరాజు, కీత రాజు తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా విన్న కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా పాలనలో జరుగుతున్న మార్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## నేడు పరకాల లో కేటీఆర్ పర్యటన

**పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు పరకాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించనున్నారు. పరకాల మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు పరకాలకు చేరుకోనున్న కేటీఆర్ బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ,అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు.కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేశారు. పరకాల పట్టణంలో ర్యాలీ, కార్నర్ మీటింగ్ జరిగే ప్రాంతాలను గులాబీ జెండాలతో ముస్తాబు చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పదిహేను వేల మందితో నిర్వహించనున్న బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారని ధర్మారెడ్డి తెలిపారు

## ఉన్నతమైన లక్ష్యాలతో సామాజిక సేవలో యువత ముందుండాలి

**కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్**

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనంకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగుల కాలనీలో ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ సామాజిక సంస్థను కే యు రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పేద మధ్యతరగతి ప్రజలు యువకులు మహిళల సామాజిక ఆర్థిక విద్య వైద్యం ఉపాధి అవకాశాలకు సంబంధించిన విషయాలలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాటి తీవ్రతను కొంతవరకైనా తగ్గించాలనే ఉద్దేశంతో సామాజిక సేవ చేయాలని ద్రుడసంకల్పంతో ఆరోగ్యం, విద్య నైపుణ్యం, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సులు శిక్షణ కార్యక్రమాలు, మహిళా సాధికారత కొరకు ఆదర్శవంతమైన కార్యక్రమాలను చేపట్టాలనే లక్ష ్యంతో గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పడిందని అన్నారు. గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి పోటీలో నిల తొక్కుకునే విధంగా యువతకు విద్యా, ఉపాధి అవకాశాల గురించి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం మొదలైన లక్ష్యాలతో ఈ గ్లోబల్ సొసైటీ ఏర్పాటయింది. ఈ సామాజిక సేవా సంస్థ ఆవిర్భావం సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అందులో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం శుభ సూచకం మరియు ఆరోగ్య సంపద అన్నిటికంటే గొప్పదని, ధన, కనకవస్తు, వాహన, భవనముల ఆస్తుల కంటే ముఖ్యమైనదని, ఈ ఉచిత ఆరోగ్య




శిబిరం ఏర్పాటు చేయడం శుభసూచికమని మరియు అభినందనీయమని ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అభివర్ణించారు. ఈ ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవంలో సంస్థ అధ్యక్షులు ఎలగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎలాంటి అనుభవం లేకున్నప్పటికీ ఈ కాలనీ పెద్దల సహాయ సహకారాలతో సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో మిత్రుల సహకారంతో గ్లోబల్ వెల్ఫేర్ సంస్థను ఏర్పాటు చేయడం, ఉచిత ఆరోగ్య శిబిరానికి సూపర్ స్పెషాలిటీ డాక్టర్లైన డాక్టర్ భార్గవ్ వెంపటి న్యూరాలజీ, డాక్టర్ శ్రీ పాల్ చెన్నం ఆర్థో, డాక్టర్ జి. మానస జనరల్ మెడిసిన్, డాక్టర్ పి. కావ్య గైనిక్ ఓబీజీ, డాక్టర్ సాయి తేజ రెడ్డి డెర్మటాలజీ అండ్ కాస్మాటోలోజి హాజరై విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా సంస్థ ఏర్పాటు చేసిన సందర్భంగా శ్రేయోభిలాషులు సామాజిక కార్యకర్తలు ఎంఎన్ మూర్తి, బొనగాని యాదగిరి గౌడ్, మోనిక కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కేయూ రిటైర్డ్ ఉద్యోగస్తులు గుండు చంద్రమోళి, సుందర్, డా. ఏ నాగేశ్వరరావు, తాళ్లపల్లి రామస్వామి గౌడ్, ఫార్మసి స్టాప్ మరియు సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## సీఎం బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు.



**శాయంపేట,ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)**

భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభకు మండలం కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ,గ్రామాన వాహనాలలో కాంగ్రెస్ జెండాలెత్తి సభకు వెళ్లారు. దీంతో శాయంపేట మండల కేంద్రంలో బుచ్చిరెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. సభకు తరలిన వారిలో నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, మారపల్లి వరదరాజు, కట్టయ్య, దోర్నాల రాజు, సుదర్శన్, శంకరాచారి, వీరన్న, బుచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళన ఆనందహేల

**గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



గూడూరు పట్టణ మున్నూరు కాపు పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణం ఇందుకు వేదికగా మారింది. పొదుపు సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఆ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా సామూహికంగా ఈ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఆదివారం వేళ అమ్మవారి సన్నిధిలో ఆటపాటల మధ్య ఆనందోత్సాహాలతో ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది. తొలుత ముసలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. తరువాత కుటుంబాలన్నీ ఒకచోట చేరి ఆత్మీయ పరిచయాలు, ఆటపాటలతో ఉల్లాసంగా సమయం గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘానికి చెందిన పలువురు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలనేవి కుటుంబాల మధ్య సఖ్యతను పెంచుతాయని, పరస్పర సహకార ధోరణిని కలుగజేస్తాయని అన్నారు. ఈ సమ్మేళనంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు చిన్నబోయిన ఉప్పలయ్య, మారెల్లి శోభన్ బాబు, గాదె సాగర్ ,కోశాధికారి దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులు గడిల నరేష్, పడాల నాగరాజు, గౌరవ సలహాదారులు పింగిలి శ్రీనివాస్, కమటం సంతోష్, ధోని యాదగిరిలతో పాటు పలువురు ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

**గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



గూడూరుకేసముద్రం మధ్య ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తూ మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ సర్పంచ్ ధారావత్ రాజు అధ్యక్షతన ఈ గ్రామ సభ జరిగింది. గ్రామంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తీర్మానించారు. ఇందులో ప్రధానంగా నాటు సారా తయారీ, సేవనం నిషేధించాలని అదేవిధంగా బెల్లం అమ్మకాలు జరగకుండా చూడాలని నిర్ణయించారు. గ్రామసభలో పాల్గొన్న గూడూరు ఎక్సైజ్ సీఐ దీనికి సంబంధించిన పలు సూచనలు చేశారు. బెల్లం అమ్మకాలు జరిగితే రూ. లక్ష, నాటు సారా విక్రయిస్తే రూ 50 వేలు జరిమానా విధించాలని నిర్ణయించారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తీర్మానించారు. గ్రామపంచాయతీ పరిధిలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్చాలని, మహిళా పొదుపు సంఘాల వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరుతూ తీర్మానించారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ ధారావత్ శోభ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామ సభలో తీర్మానించిన వాటిని ఖచ్చితంగా అమలు చేస్తామని సర్పంచ్ ధారావత్ రాజు విలేకరులకు తెలిపారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**ఆత్మకూర్ (ప్రభాతవార్త)**



భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష ్యంతో నిర్వహించిన ఈ సభకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సభకు నీరుకుళ్ళ గ్రామం నుండి కిన్నెర రాజేందర్, అర్షం కుమారస్వామి, పొనుగోటి సత్యం, నీల రాజు, ఎన్నపురెడ్డి నాగరాజు, కీత రాజు తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా విన్న కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా పాలనలో జరుగుతున్న మార్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కంచల మైసమ్మ వార్షికోత్సవ వేడుకలు

**బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

మండలంలోని నెమరగొముల, మీది తండా పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. దేవాలయంలో చతుర్ద వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి ఒడిబియ్యం పోసి, నైవేద్యం సమర్పించారు. ఈ ప్రాంతంలో అమ్మవారి కృపా కటాక్షంతో అందరూ అష్టైశ్వర్యాలను పొందుతూ అమ్మవారికి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, మీది తండా సర్పంచ్ రమావత్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ గుగులోతు రాములు, నెమరగొముల సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్, వార్డు సభ్యులు ధరావత్ సుజాత రవి, ఆలయ చైర్మన్ రావత్ వెంకటేష్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్, సంకురి కృష్ణ, దిరావత్ రామచందర్ తదితరులు ఉన్నారు.



## పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

మండలంలోని కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిలివేరు మహేష్, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి సందెల రాజేష్ ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ప్రోత్సహిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బండారు భగత్, కార్యదర్శి లోకదాసు పవన్, నాయకులు వివేక్, చక్రి, సాయి, మణికంఠ, కౌశిక్, శివ, సిద్దు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రంగా కొడవటాంచ

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**లక్ష్మీ నరసింహా స్వామిని**
**దర్శించుకున్న సీఎం**
**రూ. 86 కోట్ల అభివృద్ధి**
**పనులకు ప్రారంభోత్సవం**



రేగొండ జనవరి 08 ప్రభాతవార్త :



కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాప పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మీ ్మనరసింహస్వామికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం 12 కోట్ల 15 లక్షల నిధులతో చేపట్టిన లక్ష్మీ ్మ నరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులను పరిశీలించారు. ఆలయ ఆవరణంలో రావి మొక్కను నాటారు. నూతనంగా నిర్మించిన వివిఐపి అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యటక అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఆలయ పునర్ ప్రతిష్టాపన అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు అతిథి గృహాలు అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణం, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవదాయ శాఖ కమిషనర్ హరీష్, ఈవో మహేష్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద దేవి**

వర్ధన్నపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026లో భాగంగా ఆదివారం వర్ధన్నపేట రైతు వేదికలో కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు విధానం, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ఓట్ల లెక్కింపు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి వంటి అంశాలపై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ సాగాలని సందేహాలు ఉంటే వెంటనే ఉన్నత అధికారులను సంప్రదించాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది అందరూ ఐడి కార్డులతో ఫిబ్రవరి 13వ తేదీ ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఆర్వోలు వివరాలు అందిన వారికి మాత్రమే కౌంటింగ్ ఏజెంట్లుగా గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఉదయం 8 గంటలకు మొదటగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రక్రియను ప్రారంభించాలని ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని, అభ్యర్థులు ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ సాగర్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి చూడండీ.. అభివృద్ధిచేసి చూపిస్తాను

**-16వ వార్డు అభ్యర్థి మాచర్ల స్వరూప**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



16వ వార్డు ప్రజలారా.. ప్రజాసమస్యలు ఏమిటో తెలుసూ.. ఒక్కసారి ఆదరించి చూడండీ... అభివృద్ధిచేసి చూపిస్తా అంటూ బీజేపీ పార్టీ అభ్యర్థి మాచర్ల స్వరూప తనకు ఓటు వేయాలని ఆదివారం ఇంటింటా ప్రచారంలో భాగంగా ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా మాచర్ల స్వరూప మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశమేనని, దేశ సేవలో ముందుకు నడిచిన కల్నల్ మాచర్ల భిక్షపతి సతీమణిని అని, దేశ రక్షణతోపాటు ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు ప్రజాసమస్యలపై అవగాహన ఉందన్నారు. దేశ సేవచేసిన ఉద్యోగి భార్యగా ప్రజాసమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడం, వార్డుల్లోని ప్రజలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం, ధైర్యసాహసాలు నేర్పించడంకోసమేనని తెలిపారు. అలాగే ప్రతీ ఇంటిలోని పిల్లలను ప్రయోజకులుగా చేయడం, విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంకోసం ఉన్నత చదువులు చదివించాల్సిన అవసరం ఉందన్నారు. చదువు విజ్ఞానాన్ని అందిస్తుందని, అది సమాజమార్పుతోపాటు కుటుంబాన్ని ఉన్నతంగా ఉంచుతుందని తెలియచేశారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు నడిస్తే తమ కుటుంబంతోపాటు మనం నివాసం ఉండే ప్రాంతం, జిల్లా, దేశం అంతా భాగుంటుందని తెలిపారు. రాజకీయంగా అనేకమంది వచ్చిపోతుంటారని, వారు ఏం చెప్పరూ... డబ్బులు ఇస్తాం.. ఓటువేయండని చెప్పి ఐదేళ్లు ప్రజలకు దూరంగా ఉంటారని, కానీ తన భర్త ఒక డాక్టర్‌గా నిత్యం ప్రజల్లో ఉంటారని, తాను సైతం నిత్యం ప్రజాసమస్యలపై దృష్టిసారిస్తానని తెలిపారు. మాటలతో కాకుండా కార్యాచరణే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న విద్యావంతురాలుకు ఒక అవకాశం ఇవ్వాలని, ఆపేక్షతో కాదని.. వార్డు అభివృద్ధే లక్ష్యంగా.. మీ విశ్వాసమే నా విజయానికి మార్గంగా 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కమలంపార్టీ గుర్తుతో పోటీచేయడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరు తనకు పూర్తి మద్దతు తెలుపుతు మెజార్టీ ఓట్లు వేయాలని మాచర్ల స్వరూప భిక్షపతి ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# మంథని గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా**
**మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో**
**పాల్గొన్న ఐటీ మంత్రి**
**చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ**
**మెజారిటీతో గెలిపించాలని పిలుపు**



కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, ఈసారి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంథని పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పలు వార్డుల్లో పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు 1వ వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య, 2వ వార్డు అభ్యర్థి నూకల కమల్, 9వ వార్డు అభ్యర్థి మారుపాక నిహారిక, మరియు 13వ వార్డు అభ్యర్థి ఎల్లంకి వంశీ తరపున ఆయా వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.



**అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం...**

ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలలో మంత్రి మాట్లాడుతూ..
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. "మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే భారీగా నిధులను కేటాయించామని, అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలంటే స్థానికంగా కాంగ్రెస్ బలం ఉండాలని, అందుకే చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంథని మున్సిపల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.